TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 87 ISSUE NO : 87 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | ఆదివారం, ఆగష్టు 31 2025 Sunday,August,31,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4 /- RS : 4 /-

## ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం

- అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పు




## యుద్ధాన్ని ఆపి శాంతిని స్థాపించండి

- ప్రధాని మోదీకి జెలెన్‌స్కీ ఫోన్..!







## రాయలసీమను రతనాల సీమగా మారుస్తా...

ప్రతి చెరువును నీటితో నింపే ప్రయత్నం చేస్తా

అభివృద్ధిని అడ్డుకుంటున్న వైకాపాకు అడ్డుకట్ట వేస్తాం

పరమ సముద్రం సభలో చంద్రబాబు నాయుడు

**కుప్పం, ఆగస్టు 30:** రాయలసీమను రతనాలసీమగా చేసే బాధ్యత తనదని ముందే చెప్పానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో 110 చెరువులకు నీళ్లిచ్చే అవకాశం ఉంది. కుప్పంలో 520 చెరువులు ఉన్నాయి. గొలుసుకట్టు- చెరువులు ఉన్నాయి. మిగతా2లో...



## తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం

రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని తీర్మానం

సెప్టెంబర్‌లోగా స్థానిక ఎన్నికల నిర్వహణకు అంగీకారం

ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీనల పేర్లు సిఫార్సు

**హైదరాబాద్,ఆగస్టు 30:** తెలంగా ణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారం గా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ- అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. మిగతా2లో...



## కాళేశ్వరం, బిసి బిల్లుపై నేడు చర్చ

- మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్,ఆగస్టు 30:** అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై ఆదివారం నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ శాసనసభ మిగతా2లో...

## పేదల కోసం తపించిన మహానేత సురవరం

ఆయన ఆశయాలు కొనసాగించేందుకు కృషి

సురవరం సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు 30:** పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయి మాట్లాడారు. మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో మిగతా2లో...






## ఉత్తరాది రాష్ట్రాల్లో జలవిలయం..

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఢిల్లీతోపాటూ ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, జమ్ము కశ్మీర్ తదితర రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఎక్కడికక్కడ వరదలు సంభవించాయి. అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. మిగతా2లో...


## గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

ఎరువుల కొరతపై విమర్శలు

పిసి ఘోష్ కాదు..సిసిసి ఘోష్ అంటూ ఎద్దేవా

కాళేశ్వరం మొదలు అన్ని అంశాలపైచర్చకు సిద్ధం

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వెల్లడి



**హైదరాబాద్,ఆగస్టు 30:** శనివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై భారత రాష్ట్ర సమితి వినూత్న నిరసన చేపట్టింది. గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళి అర్పించి అసెంబ్లీకి వచ్చారు. అమరుల స్థూపం మిగతా2లో...

## సెప్టెంబర్ 7న అరుదైన బ్లడ్ మూన్



**న్యూఢిల్లీ,ఆగస్టు 30:** ఖగోళ ప్రియులకు గుడ్‌న్యూస్. వచ్చే నెల సెప్టెంబర్ 7న అరుదైన సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడనున్నది. ఈ సమయంలో చంద్రుడు ఎరుపు రంగులో మెరిసిపోనున్నాడు. దీన్ని బ్లడ్‌మూన్‌గా పిలుస్తారు. భారత్‌తో సహా ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా దేశాల్లో ఈ గ్రహణం స్పష్టంగా కనిపించనున్నది. అమెరికా ఖండంలో మాత్రం గ్రహణం కనిపించదని మిగతా2లో...

## యూరియా కొరతపై బిఆర్ఎస్ డ్రామాలు

☛వీరి రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు

☛మండిపడ్డ వ్యవసాయ మంత్రి తుమ్మల



**హైదరాబాద్,ఆగస్టు 30:** రాష్ట్రం లో యూరియా కొరత ఉందంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆందోళనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫైర్ అయ్యారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం కారణమని మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. కేంద్రం వల్ల యూరియా కొరత ఉంటే మాపై విమర్శలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా కావాలని చేస్తున్న డ్రామాగా ఆయన అభివర్ణించారు. రేవంత్ సర్కార్‌ను బద్నాం చేసేందుకే బీఆర్ఎస్ దిగ జారుడు రాజకీయం చేస్తోందని విమ ర్శించారు. యూరియా స్లపైలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. యూరియాపై బీఆర్ఎస్ నేతలది కపట నాటకమని.. బీఆర్ఎస్ నాటకాలను రైతులు నమ్మరని అన్నారు. అనవసరంగా మిగతా2లో...

# ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం

**● అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పు**

**వాషింగ్టన్, ఆగస్టు 30:** డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునించింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొ న్నారు. ఈ తీర్పు ఇలాగే కొనసాగితే, అది అమెరికాను నాశనం చేస్తుందని ఆయన వ్యాఖ్యానిం చారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేం దుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంలో కూడా నిలబడితే, భారత్‌పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.

# పేదల కోసం తపించిన మహానేత సురవరం

(మొదటి పేజీ తరువాయి)

జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యువ ఎంపీగా ప్రజల్లో నిలిచిపోయారని అన్నారు. అదే కోవలో సురవరం సుధాకర్‌రెడ్డి కూడా గుర్తింపు తెచ్చుకున్ననేత అన్నారు. సిపిఐ కార్యార్శిగా, ఎంపిగా ఆయన చిరస్మరణీయ సేవలు అందించారని అన్నారు. ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదని పరోక్షంగా బిఆర్ఎస్‌పై విసుర్లు విసిరారు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరఫున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారని సీఎం వ్యాఖ్యానించారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం దిగిపోయినా కమ్యూనిస్టులే కారణమని తన నమ్మకం తనదని సిఎం అన్నారు . రవీంద్ర భారతిలో సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరయ్యారు రేవంత్. సురవరం చిత్రపటానికి నివాళి అర్పించారు. కమ్యునిస్టులంటేనే ప్రతిపక్షమని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం,ఆలోచన ఇంకా పెరగాలన్నారు రేవంత్. కమ్యునిజం అంటే లైబ్రరీలో దొరికే పుస్తకం కాదని.. కమ్యూనిస్టులంటేనే ప్రజల కోసం కొట్లాడే వాళ్లని అన్నారు. కమ్యూనిస్టులంటే ప్రజలకు ఓ భరోసా,నమ్మకం ఉందన్నారు. సురవరం ఉంటే ఓట్ చోరీపై మరింతగా పోరాడే వారరన్నారు. మహారాష్ట్రలో నాలుగు నెలల్లో కొత్తగా కోటి మంది ఓటర్లు పుట్టుకొచ్చారని ఆరోపించారు సీఎం రేవంత్. బీహార్ లో 65 లక్షల కొత్త ఓట్లు- వచ్చాయని చెప్పారు. ఓట్ల తొలగింపుతో ఈ సమస్యకు పరిష్కారం దొరకదన్నారు. సురవరం చివరి శ్వాస వరకు సీపీఐతోనే ఉన్నారని.. 65 సంవత్సరాల పాటు- ఎర్రజెండా నీడనే ఉన్నారని కొనియాడారు రేవంత్. సురవరం సామాజిక చైతన్యం ఉన్నవారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి సూచనతోనే తెలుగు యూనివర్శిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టామన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాది రాష్ట్రాల్లో జలవిలయం..

(మొదటి పేజీ తరువాయి)

అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. ప్రధాన నదులు, వాటి ఉప నదులు ప్రమాదకర స్థాయిని మించి ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ వర్షాలు, వరదలకు భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఉత్తరాది రాష్ట్రాల్లో జలవిలయానికి సంబంధించిన షాకింగ్ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# సెప్టెంబర్ 7న అరుదైన బ్లడ్ మూన్

(మొదటి పేజీ తరువాయి)

శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఈ చంద్రగ్రహణం ఈ ఏడాది రెండోది కావడం విశేషం. తొలి చంద్ర గ్రహణం మార్చి 14న ఏర్పడగా, అది భారత్‌లో కనిపించలేదు. సెప్టెంబర్ 7న జరగబోయే గ్రహణం దేశంలో చాలా చోట్ల స్పష్టంగా కనిపించనున్నది. దాంతో సూతకాలం వర్తిస్తుందని జ్యోతిష పండితులు పేర్కొంటున్నారు. 7న పెనుంబ్రల్ గ్రహణం రాత్రి 8.58 గంటలకు ప్రారంభమ వుతుంది. పాక్షిక చంద్రగ్రహణం రాత్రి 9.57 గంటలకు మొదలవుతుంది. సంపూర్ణ గ్రహణం రాత్రి 11.30 గంటలకు మొదలవుతుంది. గరిష్ఠ గ్రహణం అర్ధరాత్రి 12.11 గంటలకు దర్శనమి స్తుంది. సంపూర్ణ చంద్రగ్రహణం రాత్రి 12.52 గంటలకు పూర్తవుతుంది. పాక్షిక గ్రహణం తెల్లవా రు జామున 1.56 గంటలకు, పెనుంబ్రల్ గ్రహణం ఉదయం 2.55 గంటలకు ముగుస్తాయి. మొత్తంగ్రహణ దశలు కలిపితే 5.27గంటలు ఉంటుంది. సంపూర్ణగ్రహణం 82 ని.లు ఉంటుంది.

# కాళేశ్వరం, బిసి బిల్లుపై నేడు చర్చ

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. శాసనసభ వ్యవహారాల కమిటీ- (బీఏసీ) సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఆదివారం సభలో చర్చ జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆదివారం సభలో పెడతాం. కాళేశ్వరంపై సభలో భారత రాష్ట్రసమితి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు స్పీకరే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.

# యూరియా కొరతపై బిఆర్ఎస్ డ్రామాలు

(మొదటి పేజీ తరువాయి)

రైతులను రెచ్చగొడు తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో యూరి యా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారంబీఆర్ఎస్ నేతలు ఆందోళ నకు దిగారు. ముందుగా వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఆందో ళనకు దిగిన బీఆర్ఎస్ నేతలు.. యూరియా సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం తెలంగాణ సచివాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ ధర్నాలో హరీష్ రావు, కేటీ-ఆర్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్ ఆందోళనతో సచివాలయం దగ్గర కాసేపు ఉద్రిక్తత

# యుద్ధాన్ని ఆపి శాంతిని స్థాపించండి..

**● ప్రధాని మోదీకి జెలెన్‌స్కీ ఫోన్..!**

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోడిమిర్ జెలెన్‌స్కీ తమ దేశంలో యుద్ధాన్ని ఆపి శాంతి స్థాపన కోసం భారత్ కీలకంగా వ్యవహరించాలని కోరారు. తక్షణమే కాల్పుల విరమణ జరిగేలా చర్యలు తీసుకోవాలని, రాబోయే షాంఘై సహకార సంస్థ సదస్సు వేదికగా రష్యాకు బలమైన సందేశం పంపాలని ఆయన ప్రధాని నరేంద్ర మోదీని అభ్యర్థించారు. చైనా పర్యటనలో ఉన్న ప్రధాని మోదీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు ఫోన్ చేసి మాట్లాడారు. గడిచిన నెల రోజుల్లో ఇద్దరు నేతలు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది రెండోసారి. ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటన ప్రకారం.. జెలెన్‌స్కీ ఉక్రెయిన్‌లోని తాజా పరిణామాలు, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు యూరప్ నేతలతో చర్చల వివరాలు ప్రధానితో పంచుకున్నారు. దీనికి ప్రతిస్పందనగా మోదీ, ఈ సంక్షోభానికి శాంతియుత పరిష్కారమే సరైన మార్గమని భారత్ ఎల్లప్పుడూ విశ్వసిస్తుందని పునరుద్ఘాటించారు. శాంతి సాధన కోసం చేపట్టే అన్ని ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఇరువురూ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని కూడా ఈ సందర్భంగా చర్చించారు. ఫోన్ సంభాషణ అనంతరం జెలెన్‌స్కీ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. 'మా పట్టణాలపై వరుస దాడులు జరుగుతున్న సమయంలో శాంతి చర్చలు ఫలప్రదం కావు. తక్షణ కాల్పుల విరమణ జరగాలి. ఈ యుద్ధానికి ముగింపు ఇక్కడి నుంచే మొదలవ్వాలి' అని పేర్కొన్నారు. ఎస్‌సీవో సదస్సులో భారత్ రష్యా సహా ఇతర దేశాలకు స్పష్టమైన సంకేతాలు ఇవ్వగలదని ఆశిస్తున్నట్లు తెలిపారు. అలాగే, త్వరలోనే ప్రధాని మోదీని ప్రత్యక్షంగా కలుసుకోవాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రధాని మోదీ చైనాలోని టియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ హాజరవుతున్నారు. ఈ వేదికపైనే ఆయన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు. ఈ కీలక భేటీకి ముందు జెలెన్‌స్కీ ప్రధాని మోదీకి ఫోన్ చేయడం ప్రాధాన్యం సంతరించుకున్నది.

# రాయలసీమను రతనాల సీమగా మారుస్తా...

(మొదటి పేజీ తరువాయి)

చెక్‌డ్యామ్‌ల ద్వారా నీళ్లిచ్చే అవకాశం ఉంది. కృష్ణా జలాలను 730 కిలోమీటర్లు తీసుకొచ్చిన ఘనత తెదేపాది. ముఠా రాజకీయాలు లేకుండా చేసిన పార్టీ తెదేపా. హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 వల్ల 6 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుంది. 33 లక్షల మందికి తాగునీరు అందుబాటు-లో ఉంటు-ంది. పరిశ్రమలకు కూడా నీళ్లొస్తాయి. ఇప్పుడు కుప్పానికి నీళ్లొచ్చాయి. రాబోయే ఏడాదికి హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లిచ్చే బాధ్యత నాది. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వగలిగితే నా జన్మ సార్థకమవుతుందన్నారు. 2014-2019 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టు కోసం రూ.12,500 కోట్లు- ఖర్చు పెట్టినట్లు చెప్పారు. కానీ, వైకాపా పాలనలో కేవలం రూ.2 వేల కోట్లు- ఖర్చుపెట్టారని విమర్శించారు. కుప్పంలో పర్యటించిన ఆయన.. పరమసముద్రం వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అనంతరం ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గేట్లతో సెట్టింగ్‌లు వేసి నీళ్లు కూడా బయటి నుంచి తీసుకొచ్చి నాటకాలాడిన ఘటనలు చూశాం. విమానం ఎక్కేలోపే నీళ్లన్నీ ఇంకిపోయిన పరిస్థితులు చూశాం. అసత్యాలు చెప్పడంలో వైకాపా దిట్ట. అసాధ్యాలను సుసాధ్యం చేయడం ఎన్డీయే లక్ష్యం అన్నారు. నీళ్లు వచ్చేసరికి వైకాపా నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. మల్యాలలో ప్రారంభించి కుప్పం పరమసముద్రానికి నీళ్లు తీసుకొచ్చాం. 27 లిఫ్ట్ ఇరిగేషన్లు పెట్టి ఎక్కడికక్కడ నీళ్లు తరలిస్తున్నాం. కుప్పానికి రెండేళ్ల కంటే ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి. గతంలో రాయలసీమలో కరవు వస్తే.. పశువుల కోసం రైలులో నీళ్లు తెప్పించి కాపాడుకున్నాం. నేను ఏ పని చేయాలన్నా వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళ్తా. పవిత్రమైన సంకల్పం ఉంటే ఏ పనైనా జయప్రదమవుతుందన్నారు. పోలవరం-బనకచర్ల పూర్తయి వంశధార నుంచి పెన్నానది వరకు అనుసంధానం చేయగలిగితే కరవనేదే ఉండదన్నారు. నదుల అనుసంధానం ఉపయోగాన్ని తెలంగాణ నేతలు తెలుసుకోవాలి. నీళ్లు సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచిస్తున్నా. నీళ్లు లేనప్పుడే వాటి విలువ తెలుస్తుంది. జలాశయాల్లో నీటి నిల్వ ఎంత ముఖ్యమో, భూమినే జలాశయంగా తయారు చేసుకోవడం అంతకంటే ముఖ్యం. ఒక యజ్ఞం ద్వారా అభివృద్ధి కోసం ముందుకెళ్తున్నాం. దానిని భగ్నం చేసేందుకు వైకాపా అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. మీకు చేతనైతే అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడండని పిలుపునిస్తున్న ట్లు చంద్రబాబు చెప్పారు. వైకాపా ఒక విషవృక్షంగా తయారైంది. మనం ఏ మంచి పని చేస్తున్నా అడ్డుకు నేందుకు ప్రయత్నిస్తున్నారని చంద్రబాబు మండి పడ్డారు. మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.

# తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ- హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు-, ఇటీ-వలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినేట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్డు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లీం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడంచారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది. అయితే కోదండరాం పేరుతో పాటు- ఈ సారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది. అయితే.. ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే ఉంటుందని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను 2025 సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది. ఈ క్రమంలో మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లను సిఫారసు చేసింది తెలంగాణ కేబినెట్.. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది. అయితే ఈ సారి అమీర్ అలీ ఖాన్ ప్లేసులో అజారుద్దీన్ కు అవకాశం కల్పించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరఫున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగిందని, అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తాం అని పొంగులేటి అన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది. వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం. వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం అన్నారు. గోలల పాలసీ విధి విధానాలపై చర్చించాం. 2022 - 23 లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు. మిల్లర్లకు ఇచ్చిన 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదు.. వారి పై పీడీ యాక్ట్ పెట్టడాని-కై-నా ప్రభుత్వం వెనకాడదు. మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇంచార్జిలను నియమించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.

# గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

(మొదటి పేజీ తరువాయి)

వద్ద కాసేపునిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇందులో భాగంగా కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆయన గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు.. అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు లేదా అంతకు మించి నిర్వహించినా తాము సిద్ధమే అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా.. అన్నింటికీ సరైన సమాధానం ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు- పేర్కొన్నారు. వ్యవసాయ విస్తీర్ణంతో పాటు- వ్యవసాయ సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్ అని కేటీఆర్ విమర్శించారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం




పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాము. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతాం. అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన అంశంలో స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం. ఇప్పటికే అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన పక్రియ కొనసాగుతోంది, ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు శాసనసభను తమకు అనుకూలంగా ఉండేలా నడిపించే ప్రయత్నం చేస్తోంది. రైతుల సమస్యల పైన, రాష్ట్రంలో ఉన్న ఎరువుల సంక్షోభం పైన మాట్లాడటం లేదు. 10 సంవత్సరాల పాటు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ రోజు కూడా ఇలాంటి ఎరువుల కొరత రాలేదు. రైతులు లైన్లలో నిలబడాల్సిన దుస్థితి రాలేదు. మరి ఎందుకు ఈరోజు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెప్పులను లైన్లో పెట్టడం, ఆధార్ కార్డులను లైన్లో పెట్టే పరిస్థితి వచ్చింది? పండుగ రోజు కూడా రైతులు ఎరువుల కోసం లైన్లలో నిలబడి, వర్షంలో తడిసి ఇబ్బందులు పడే పరిస్థితి ఎందుకు వచ్చింది? పంట నష్టపోయిన రైతుల గురించి కానీ, భారీ వర్షాల వల్ల ఇబ్బందుల గురించి గానీ సుదీర్ఘంగా చర్చించే అవకాశం అసెంబ్లీలో ఇవ్వండి. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ సంక్షోభం పైన అసెంబ్లీలో చర్చ పెట్టాలి అని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. 600కు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఈరోజు అవస్థల్లో ఉన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసిన మోసంపైన అసెంబ్లీలో చర్చ జరగాలి. ఆరు గ్యారెంటీ-ల నుంచి 420 హామీల అమలు వైఫల్యాల దాకా అన్ని అంశాలపైన చర్చిద్దాం. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు, వాటి పైన చర్చ జరగాలి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు

# ఎల్లంపేట గ్రామంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలి

**సిపిఎం గ్రామ కార్యదర్శి తాడూరి వీరెంకులు డిమాండ్ చేశారు**



**నమస్తే భారత్ :-మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యలనూ పరిష్కరించాలని, గ్రామంలోని ఐదో వార్డులో డ్రైనేజీ సైడ్ కాళ్ల వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని తెలియజేశారు, తక్షణమే మరమ్మతులు చేయాలని అదేవిధంగా మరిపెడ మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయిన మన గ్రామానికి, వీధిలైట్లు కూడా సక్రమంగా లేవు అని వాపోయారు, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామంలో విష జ్వరాలు ప్రబలుతున్నాయి కాబట్టి ప్రభుత్వం వెంటనే హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా దోమల మందు ప్రతి నెలకు మూడుసార్లు స్ప్రే చేయాలని తెలియజేశారు, ప్రభుత్వం కేంద్రీకరించి గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో దశలవారిగా ఉద్యమాలు చేసి సమస్య పరిష్కారం అయ్యేవరకు ఉద్యమం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల పురుషోత్తం తాడూరి యాకయ్య, తాడూరి సతీష్, వెంకన్న, చెన్నబోయిన లాలయ్య, సత్యం కొమరయ్య తదితరులు పాల్గొన్నారు

# వరద నష్టం నివారణ చర్యలు త్వరితగతిన చేపడతాం

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**





**తేదీ, ఆగస్టు, 30, 2025-( నమస్తే భరత్, ప్రతినిధి):**నిర్మల్: –జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యం లో ఏర్పడిన వరద నష్టాలపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం సోన్ మండలంలో పర్యటించారు. ఇటీవల వర్షాల కారణంగా ప్రభావితమైన ప్రదేశాలను పరిశీలించిన కలెక్టర్, ప్రజలు, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్, మాట్లాడుతూ, భారీ వర్షాల వలన జరిగిన నష్టాలను అధికారులు ఇప్పటికే నష్ట నివారణ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. పంట నష్టం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపి సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు వదులుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పశుకాపరులు, చేపలు పట్టేవారు జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబరు 9100577132ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్శనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసిల్దార్ మల్లేష్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారులకు స్పోర్ట్స్ డ్రెస్ లు అందజేసిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా / నమస్తే భరత్, ప్రతినిధి)**నారాయణపేట జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ వద్ద గల బాలసదనం ( అనాథ ఆశ్రమం) చిన్నారులకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం స్పోర్ట్స్ డ్రెస్ లను అందజేశారు. సదనంలోని మొత్తం 48 మంది అనాథ చిన్నారులకు కలెక్టర్ తన నిధులతో స్పోర్ట్స్ డ్రెస్ లను, (చెస్,క్యారమ్, షటిల్, రింగ్ బాల్,)ఆట వస్తువులను స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ తో కలిసి పంపిణీ చేశారు. స్పోర్ట్స్ బూట్లను కూడా తెప్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారులతో ముచ్చటించారు. బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. చదువుతో పాటు ఆసక్తి ఉన్న ఆటలు ఆడాలని చెప్పారు. సదనంలో భోజనం బాగా ఉంటుందా లేదా అని ఆ చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు కరాటే శిక్షణ ఇప్పించాలని, కూచిపూడి నృత్యం నేర్పించాలని డీసీపీఓ కరిష్మా ను ఆదేశించారు. అనంతరం సదనం పక్కనే ఉన్న వయోవృద్ధుల ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న ఏడుగురు వృద్ధులకు చీరలను పంపిణీ చేసిన కలెక్టర్ వారి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో భోజనం ఎలా ఉంటుందని, ఏమైనా ఇబ్బందులు ఉంటే తనకు చెప్పాలని కోరగా తమకు అన్ని వసతులతో పాటు మంచి భోజనం ఇస్తున్నారని వృద్ధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల సదనం, వయోవృద్ధుల ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రామాలయానికి సిమెంట్ బస్తాలు వితరణ

**ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేత**





**నమస్తే భారత్, పాలకొల్లు ఆగస్టు 30:** పాలకొల్లు మండలం బల్లిపాడు శివారు బల్లిపాడు గురువు రామాలయానికి ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిమెంట్ బస్తాలను శనివారం ఆలయ నిర్వహకులకు అందజేశారు. ఆలయ నిర్మాణానికి సిమెంట్ బస్తాలు సహాయం అందించాలని మంత్రి రామానాయుడు ను ఆలయ నిర్వహకులు కోరగా ధర్మా రావు ఫౌండేషన్ ద్వారా సమకూర్చారు. వీటిని ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గం వెంకట్రావు, పో ల్కొండ రమేష్, వీరవల్లి సూర్య ప్రకాష్, మాద నాగమణి, మత్మూరు విజయలక్ష్మి, దండు కాశి రాజు, ఏలేటి ఝాన్సీ రాణి, పార్సి విజయ్ కుమారి, దండు వేణు రాజు, దాకారపు మోహన్ రావు, జగ్గం శ్రీనివాసు, ఫౌండేషన్ సభ్యులు పీతల శ్రీను , మేడిశెట్టి కేశవరావు, రావూరి వెంకట అప్పారావు కలిదిండి రామచంద్ర రాజు, అందే కోటి వీరభద్ర తదితరనాయకులు పాల్గొన్నారు.

# నూతన తెలంగాణ బహుజన ఉద్యమ రథ సారథులను కలిసిన

**డోర్నకల్ నియోజక వర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జి పార్వతి రమేష్ నాయక్ మరియు బృందం**



**నమస్తే భారత్ :-మరిపెడ :**తెలంగాణ లో బహుజన రాజ్యం లక్ష్యంగా భారత దేశ బహుజన ఉద్యమ రథ సారథి జాతీయ అధ్యక్షులు, నాలుగు సార్లు ఉత్తర ప్రదేశ్ ముఖ్య మంత్రి, మాజీ రాజ్య సభ సభ్యురాలు ఆదరణీయ గౌరవీయురాలు బహెన్ కుమారి మాయావతి జాతీయ సమన్వయ కర్త గా మాజీ ఉత్తర ప్రదేశ్ ఎమ్మెల్సీ అత్తార్ సింగ్ రావు ని, అలాగే మాజీ బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ని సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ గా, అలాగే మాజీ డిప్యూటీ మేయర్ బడంగ్పేట్ ఇబ్రామ్ శేఖర్ ని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా నియమించడం జరిగింది. ఉత్తరప్రదేశ్ లక్నో లో 27 వ తారీకున జరిగిన కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా నూతనముగా నియామకం చేయబడిన ఇబ్రామ్ శేఖర్ నిన్న అనగా 29 వ తారికున రాజీవ్ గాంధీ విమానశ్రయం కు రావడం జరిగింది. ఈ సందర్భమును పురస్కరించుకొని రాష్ట్ర నలుమూలల నుండి బహుజన్ సమాజ్ పార్టీ శ్రేణులు వేలాది గా తరలి వచి 500 పై చిలుకు కార్లతో దాదాపు 5 వేల మంది కార్య కర్తల తో ర్యాలీ గా వచ్చి రాష్ట్ర కార్యాలయం లో నేషనల్ కోఆర్డినేటర్, సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్, స్టేట్ కోఆర్డినేటర్ లా ఆధ్వర్యం లో బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా డోర్నకల్ నియోజక వర్గం నుండి మహబూబాబాద్ జిల్లా మాజీ జిల్లా ఇంచార్జి విజయ్ కాంత్, జిల్లా జనరల్ సెక్రటరీ ఎడ్ల శ్రీను, మరియు డోర్నకల్ నియోజ్క వర్గ ఇంచార్జి పార్వతి రమేష్ నాయక్ ఆధ్వర్యం లో నియోజ్క వర్గ కార్యకర్తలు అధ్యక్షుల వారికి మరియు నూతన రథ సారధులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ డోర్నకల్ లో 2023 శాసన సభ ఎన్నికల్లో బీజేపీ కంటే మనకు ఎక్కువ ఓట్లు వచ్చాయి అని గుర్తు చేస్తూ ఈ సారి ఇంకా బాగా కష్టపడాలి అని రాష్ట్ర అధ్యక్షులు గా అలాగే రాష్ట్ర కమిటీ తరుపున పూర్తి సహకారం ఉంటుంది అని , రాబోయే రోజులలో డోర్నకల్ నియోజక వర్గం మహిళా నియోజక వర్గం అయ్యే అవకాశం ఉంది అని తెలయ చేశారు, అంతకు ముందు మీడియా సమావేశం లో నూతన అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ తెలంగాణ లో బహుజన రాజ్యం స్థాపన కు మీరు ఇలాగే కష్టపడాలి అని, ఉత్తరప్రదేశ్ తరువాత ఆంధ్రప్రదేశ్ లో రాజ్యాధికారం రావాలి అని కలలు కన్న కాన్షీరామ్ కలను మన నాయకురాలు బహెన్ కుమారి మాయావతి నాయకత్వం లో సహకారం చేసుకుందాము అని తెలియ చేశారు. అలాగే ఈ ఉద్యమం తప్ప ఏ ఉద్యమము మన బహుజనుల తల రాతలను మార్చదు అని కేవలం బాబా సాహెబ్ అంబేద్కర్ ఇచిన ఓటు తో కాన్షీరామ్ చెప్పిన విధముగా వారి పని విధానంలో ఓట్లు మావి సీట్లు మీవా ఇక పై చెల్లదు ఇక పై చెల్లదు అనే నినాదం తో మనం ముందుకు సాగాలి అని చెప్పడము జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఊరి నుండి కేవలం 5 మంది బహుజన ఉద్యమ శ్రేయోభిలాషులను గుర్తించి వారికి ఉద్యమ కొరకు కావలసిన విషయంగా ఎడ్యుకేట్ చేసి, వారిని ఉద్యమం కొరకు, మన ప్రజల కొరకు సంఘర్షించే విధముగా తయారు చేసి వారిని వ్యవస్థీకరించి ఉద్యమాన్నీ బలోపేతం చేయాలి అని తెలియ చేశారు. తప్పకుండా 2028 లో బహుజన రాజ్యమును తెలంగాణ లో వస్తుంది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మరిపెడ మండల సెక్రటరీ నితిన్ నాయక్ మరిపెడ మండల ఇ సీ సభ్యులు రామ రావు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ గ్రామంలో నైస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు








**షాద్ నగర్ (నమస్తే భారత్) ఆగస్టు 30:**ఫరూఖ్‌నగర్ మండలం రాయికల్ గ్రామంలో పేద ప్రజల సౌకర్యార్థం నైస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ గ్రామంతో పాటు సమీపంలోని అన్నారం, జోగమ్మగూడ, రామేశ్వరం, విట్యాల, చిలకమర్రి వంటి పలు గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగిన ఈ శిబిరంలో డాక్టర్లు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. నైస్ ఫౌండేషన్ తరపున పాల్గొన్న డాక్టర్లు, సిబ్బంది ప్రతీ ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద ప్రజలకు వైద్య సదుపాయాలు చేరడం చాలా అవసరమని, అందుకే నైస్ ఫౌండేషన్ తరచూ ఇలాంటి హెల్త్ క్యాంపులు నిర్వహిస్తోందని తెలిపారు. పేద విద్యార్థులు, పేద కుటుంబాలకు సహాయం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు నైస్ ఫౌండేషన్ చేసిన ఈ ప్రయత్నాన్ని అభినందిస్తూ, ఇలాంటి ఆరోగ్య శిబిరాలు తరచూ నిర్వహించాలని కోరుకున్నారు.

# నిర్మల్ పోలీస్... మీ పోలీస్

**గణేష్ నిమజ్జన శోభాయాత్రలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి పోలీసు అధికారి సమన్వయంతో పని చేయాలి**
**శోభాయాత్రల మార్గాల్లో సిసి కెమెరాల పర్యవేక్షణ తో పాటు,24 గంటల పికెటింగ్ బృందాలు ఏర్పాటు చేయాలి**
**వరదలో చిక్కుకున్న వారికి తక్షణ సహాయం అందించి, లైఫ్ జాకెట్లు, బోట్లు సిద్ధంగా ఉంచాలి**
**సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,**





**తేదీ, 30,.08. 2025, ( నమస్తే భారత్) ):** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా గణేష్ నిమజ్జన శోభాయాత్రలు శాంతియుతంగా, సురక్షితంగా జరగాలని,ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని పలు ప్రాంతాలు జలమయం అయిన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని,ఈ రోజు సెట్ కాన్ఫరెన్స్ ద్వారా అన్ని స్థాయి పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. శోభా యాత్రల మార్గాల్లో ముందుగానే తనిఖీలు చేసి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని ఎస్పీ అధికారులకు ఆదేశించారు. పట్టణం లోని ప్రధాన రహదారులు,కూడళ్లు,నిమజ్జన ఘాట్ల వద్ద ప్రత్యేకం గా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. శాంతిభద్రతల కోసం ప్రతి చోట పికెటింగ్, పెట్రోలింగ్ బృందాలు 24 గంటలు విధుల్లో ఉండాలని తెలిపారు. ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు ప్రత్యేక డైవర్షన్ ప్లాన్ అమలు చేయాలని, అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా ప్రత్యేక మార్గాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా, వాహనాలు ఎక్కడికక్కడ ఇరుక్కుపోకుండా చూసుకోవాలి" అని సూచించారు గణేష్ శోభాయాత్ర రూట్లలో డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల ద్వారా నిమజ్జన శోభాయాత్రలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు ఎటువంటి అవాంఛనీయ పరిణామాలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పలు గ్రామాలు, పట్టణాలు జలమయం అయి లోతట్టు ప్రాంతాలు ,ఇళ్లు నీటమునిగిపోగా, వాగులు–వంకలు పొంగిపొర్లి రహదారులు దెబ్బతిన్నాయి. ఇంకో రెండు రోజులు కూడా వర్షాల సూచనలు ఉన్న కారణంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు ఎవరైనా వరదలో చిక్కుకు పోయిన వారికి తక్షణ సహాయం అందించేందుకు, రెస్క్యూ బృం దాలను,NDRF బృందాలను,లైవ్ జాకెట్లు,రబ్బరు బోట్లు, అందుబాటులో ఉంచి తక్షణ సహాయానికి సన్నద్ధం చేయాలన్నా రు. ముఖ్యంగా గోదా వరి నది పరివాహక ప్రాంతాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది 24 గంటలు అలర్ట్ గా ఉండాలని సూచిం చారు. ప్రజలు ఎటువంటి ప్రమాదంలో పడకుండా వరద ఎక్కువ గా ఉన్న ప్రాంతాలు, చెరువులు, వాగులు,రోడ్లు దెబ్బతిన్న చోట్ల "రెడ్ ఫ్లాగ్స్" ఏర్పాటు చేసి వాటిని స్పష్టంగా "Danger Zone' 'గా ప్రజలకు తెలియ జేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సెట్ కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్, నిర్మల్ ఏ ఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్,ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ లు, అన్ని స్టేషన్ల ఎస్. హెచ్.ఓ లు పాల్గొన్నారు.

# సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభకు బయలుదేరిన సిపిఐ శ్రేణులు



**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 30:**కొందుర్గు జిల్లేడు చౌదరిగుడా మండలాల నుంచి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్దుల జంగయ్య ఆధ్వర్యంలో సిపిఐ కొందుర్గు మండల కార్యదర్శి భాగాల నరసింహచౌదరిగుడా మండల సహాయ కార్యదర్శి కాళ్ల పురం బాలరాజ్ పాటు రెండు మండలాలసిపిఐ కార్యకర్తలు రెండు వాహనాలలో బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్దుల జంగయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ నల్లగొండ పార్లమెంట్ సభ్యులు సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మరణం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి తీరని లోటు అని ఆయన అన్నారు కమ్యూనిస్టు సిద్ధాంతం పట్ల ఎంతో నిబంధనతో నిజాయితీతో నిత్యం పేద ప్రజల పక్షాన పోరాటం చేసిన మహాయోధుడు సుధాకర్ రెడ్డి గారు అని ఆయన కొని ఆడారు వామపక్ష పార్టీలు అన్ని ఏకతాటిపై కొచ్చి పేద ప్రజల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించినప్పుడే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని గట్టిగా నమ్మిన వ్యక్తి కామ్రేడ్ సూరవరం అని అలాంటి మహోన్నత వ్యక్తి మరణం సిపిఐ పార్టీకే కాదు వామపక్ష ఉద్యమాన్ని కూడా తీరని లోటు అని ఆ లోటును భర్తీ చేయడం అంటే ఆయన ఆశాలకు అనుకూలంగా సిపిఐ కార్యకర్తలు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు హైదరాబాద్ రవీంద్ర భారతి లో జరుగు ఈ సంతాప సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారు ఆయన తెలిపారు బయలుదేరి వెళ్లిన వారిలో కొందుర్గు మండల సహాయ కార్యదర్శి కే యామిని మండల కార్యవర్గ సభ్యులు జంగయ్య రాములు జి యాదయ్య కే లింగం కర్రెన్న బాల్ రాజా అంతయ్య శంకరయ్య వెంకటయ్య రామకృష్ణ సత్తయ్య పి వెంకటయ్య యేసయ్య తదితరులు బయలుదేరి వెళ్లారు.

# సజావుగా జరుగుతున్న యూరియా పంపిణీ: మరికల్ సిఐ రాజేందర్ రెడ్డి

**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**మరికల్ మండలం, తీలేరు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం వద్ద యూరియా కోసం రైతులు రద్దీగా ఉన్నందున జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు మధ్య రైతులకు టోకెన్లు అందించి యూరియా పంపిణీ సజావుగా జరుగుతుందని మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి తెలిపారు.





మల్కాజిగిరి
Volume : 1
Issue No : 87
Sunday,august,31,2025
ఆదివారం,
ఆగష్టు 31, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# టన్ను ఇసుక ధర కేవలం రూ.444

**వెల్లడించిన ఆచంట తహసిల్దార్ కనకరాజు**
**ఈ అవకాశాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి**



**నమస్తే భారత్ ఆచంట ఆగస్టు 30:**ఆచంట మండలంలో ఇసుక కొరతను తీర్చడానికి ప్రభుత్వం కొడమంచిలి పెట్రోల్ బంక్ సమీపంలో ఇసుక డంపింగ్ స్టోరేజ్ ను అందుబాటులోకి తీసుకువచ్చిందని ఆచంట తహశీల్దార్ కనకరాజు శుక్రవారం తెలిపారు. టన్ను ఇసుక ధర రవాణా ఖర్చులు లేకుండా రూ. 444గా నిర్ణయించారు. ఈ అవకాశాన్ని ఆచంట, పరిసర ప్రాంతాల వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ పర్యటను జయప్రదం చేయాలి : మండల ఇన్చార్జ్ పద్మారావు



**నమస్తే భారత్, పెనుగొండ ఆగస్టు 30:**వచ్చే నెల సెప్టెంబర్ 2న భీమవరంలో జరగనున్న భారతీయ జనతా పార్టీ(బిజెపి) రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ పర్యటను జయప్రదం చేయాలని పెనుగొండ మండల ఇన్‌చార్జి యర్రంశెట్టి పద్మారావు పిలుపునిచ్చారు. శనివారం పెనుగొండ, వడలి, సిద్ధాంతం, నడిపూడి, ఇలపర్రు గ్రామాలలో కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 15 గ్రామాల నుండి కార్యకర్తలు, నాయకులు అందరూ భారీ స్థాయిలో పాల్గొని పార్టీ అధ్యక్షని సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నడిపూడిలో జరిగిన కార్యక్రమంలో పెనుగొండ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు దొడ్డిపట్ల నాగూరు, బిరుదు కోట సుబ్రమణ్యం, ఇరగవరపు రాధాకృష్ణ, ఏడిది శ్రీనివాస్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడు రోజులు పూజలు అందుకుని గంగమ్మ ఒడిలోకి చేరుకున్న గణనాథుడు



**నమస్తే భారత్ :-మరిపెడ.** మహబూబాబాద్ జిల్లా మరిపెడ పోలీస్ స్టేషన్లో ఆవరణలో కొలువుదీరిన గణనాథుడు మూడు రోజులపాటు భక్తుల చేత పూజలందుకున్న వినాయక విగ్రహం ను నిమజ్జనం చేశారు. ఈనెల 27న కొలువుదీరిన గణనాథుడు మూడు రోజులపాటు అశేష పూజలు అందుకున్న గణపయ్యను శనివారం సిఐ రాజ్ కుమార్ గౌడ్ ఎస్ ఐ ఎస్ఐ బోల గాని సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని మొదటి విగ్రహానికి పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



**నమస్తే భారత్ :-మరిపెడ:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో ఏడుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రెండు లక్షల 25 వేల రూపాయల చెక్కులను శనివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సూరబోయిన ఉప్పలయ్య గ్రామ పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ హాస్పిటల్ నందు ప్రాణపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు రేఖ శ్రీనివాస్,పులుసు మల్లేష్, పెద్దపులి శ్రీను, వల్లకొండ బాబు, రేఖ ఉప్పలయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేఖ ప్రవీణ్ కుమార్, రేఖ నరేష్, సాగాల ఇమానీలు, బయ్య చంద్రకాంత్, రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామాంజనేయస్వామి దేవాలయంలో మహా అన్నదానం కార్యక్రమం



**నమస్తే భారత్ :-మరిపెడ:**గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో దాత మచ్చా వెంకట రామనర్సయ్య, పద్మావతి దంపతుల సహకారంతో శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ముందుగా రామాలయం బంగ్లాలో ప్రతిష్టించిన గణపతికి ఆలయ అర్చకులు సుదర్శన్ బట్టార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నార్థులకు అన్నదానం చేయడం ఎంతో పుణ్య కార్యమని అన్నారు. గణపయ్య దయతో అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు, మచ్చా వెంకట రామనర్సయ్య,.మచ్చా నాగేశ్వర్రావు, తిపిరిశెట్టి గోవర్ధన్, కందిబండ ప్రసాద్, బుద్ధ శ్రీనివాస్, చకిలేల పురుషోత్తం, గర్రెపల్లి కాంతారావు, హరికిషన్, కటకం కనకశేఖర్, ఉల్లి శ్రీనివాస్,బోడ రుప్లా,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకులకు దరఖాస్తులు ఆహ్వానం




**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్30:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, షాద్ నగర్ లో గణితము, చరిత్ర సబ్జెక్టులలో ఒక్కొక్కటి చొప్పున అతిధి ఆధ్యాపక ఖాళీలు ఉన్నవని ప్రిన్సిపల్ డాక్టర్ కమల తెలియజేశారు.ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులలో 50% ఉత్తీర్ణత శాతం కలిగి ఉండవలెను. ఇతరులు సంబంధిత సబ్జెక్టులలో 55% ఉత్తీర్ణత శాతం కలిగి ఉండవలెను. పి హెచ్.డి ఎన్ ఈ టీ ఎస్ ఎల్ ఈ టీ,ఎస్ ఈ టీ అర్హత కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. అర్హత కలిగిన అభ్యర్థులు 2/9/2025 వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవలెను. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో 3/9/2025 రోజు మౌఖిక పరీక్ష నిర్వహించబడును.

# గణేష్ రూట్ మార్గాన్ని పరిశీలించిన: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్





**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**శనివారం ఉదయం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఉట్కూర్ మండల కేంద్రంలోని భవాని టెంపుల్ లోని భవాని మాతను, వినాయక భగవాన్ నీ దర్శించుకుని, అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి గణేష్ రూట్ మార్గాన్ని పరిశీలించారు. మొదటగా వివేకానంద చౌరస్తా నుండి పంచ మసీద్, మాగ్దూం పూర్ చౌరస్తా, భవాని మందిర్, బస్టాండ్, దేవినగర్, కార్గిల్ చౌరస్తా మీదుగా ఉట్కూరు చెరువును పరిశీలించారు. గణేష్ మార్గ్ రోడ్డు పై ఉన్న కరెంటు, కేబుల్ వైర్లను తొలగించాలని, రోడ్డుకు ఇరువైపు ఉన్న చెట్లను, ముళ్ళ కంచెను తొలగించాలని, రోడ్డు మార్గంలో గుంతలు ఉన్నచోట ప్యాచ్ వర్క్ చేయించాలని అధికారులకు సూచించారు. అలాగే ఉట్కూరు చెరువు వద్ద లైటింగ్, చెరువులోకి ప్రజలు వెళ్లకుండా బ్యారికేట్స్ వేయించాలని చెరువు పరిసరాలను క్లీన్ చేయించాలని తెలిపారు. ఉత్సవ కమిటీ వాళ్లు మండల కేంద్రంలో వినాయక విగ్రహాలు పెద్దగా ఉన్నందున క్రేన్ ఏర్పాటు చేయాలని ఎస్పీనీ కోరారు. ఎస్పీ కలెక్టర్ మేడమ్ తో మాట్లాడి తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉట్కూరు మండల కేంద్రం లో గణేష్ నిమజ్జనం నాలుగో తేదీన ఉన్నందున గణేష్ శోభా యాత్ర కు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలంతా సంతోషంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఎస్పీ తెలిపారు. శోభాయాత్ర సమయంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆర్గనైజర్స్ ముందు ఉండి యువతకు దిశ నిర్దేశం చేయాలని, ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని డీజే లకు అనుమతి లేదని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పీ కోరారు. ఎస్పీతో పాటు మక్తల్ సీఐ రామ్ లాల్, ఉట్కూరు ఎస్సై రమేష్,మండల అధికారులు,ఉత్సవ కమిటీ ఆర్గనైజర్స్, అరవింద్,భరత్, సూర్య ప్రకాష్ రెడ్డి, విగ్నేశ్వర రెడ్డి, అనిల్ మహేశ్వర్ రెడ్డి,ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం:

**బాసర గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:**
**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**









**తేదీ, ఆగస్టు 30, 2025 - ( నమస్తే భరత్ ప్రతినిధి):**నిర్మల్: – జిల్లాలో పంట నష్టపోయిన రైతులందరికీ చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ భరోసా ఇచ్చారు. శనివారం బాసర మండలంలోని బిద్రెల్లి గ్రామంలో ఇటీవల భారీ వర్షాలు కురిసి, వరదల వల్ల నష్టపోయిన పంటలను కలెక్టర్ పరిశీలించారు. స్థానిక రైతులు వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ నష్టపోయిన పంటలకు సంబంధించిన వివరాలను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నష్టపోయిన ప్రతి ఎకరాకు సంబంధించిన పంట వివరాలను పకడ్బందీగా నమోదు చేసి ప్రతిపాదనలు పంపాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టపరిహారం సహాయం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. పంట నష్టపోయిన రైతులు ధైర్యపడవద్దని, ప్రభుత్వం నుంచి అందాల్సిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.అనంతరం బాసర గోదావరి నది ప్రవాహాన్ని బ్రిడ్జ్ సమీపంలో పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఎగువ ప్రాంతం నుంచి నీటిని వదిలి నందున గోదావరి నది మునుపెన్నడూ లేని విధంగా ఉధృతంగా ప్రవహిస్తుందని, లోతట్టు ప్రాంత ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రజలు ఎవరు నీటి ప్రవాహం వైపుకు వెళ్లకుండా ఉండాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్థానికంగా ఎస్డిఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రవాహం వైపునకు వెళ్లకుండా నియంత్రించేలా పోలీసు వారు పటిష్ట పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఆయా ప్రాంతాలలో పికెటింగ్ కేంద్రాలు నిరంతరం నిర్వహించాలని పోలీసులను ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఏర్పడిన ఆస్తి, పంట నష్టానికి సంబంధించిన వివరాలు ఆయా శాఖల అధికారులు సేకరిస్తున్నారని, త్వరలోనే ఈ వివరాలన్నింటినీ ప్రభుత్వానికి పంపి, నష్టపరిహారం, దెబ్బతిన్న వసతులకు సంబంధించి మరమ్మత్తులు చేపడతామని తెలిపారు. ఆ తర్వాత ఆలయం సమీపంలో వరద ప్రభావిత ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. వరద నీటిని ఖాళీ చేయించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వరదల వల్ల ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు.ఈ సందర్భనలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన పంటల అధికారి రమణ, తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు తీర్చడం చేతకాకపోతే ముఖ్యమంత్రి గద్దె దిగాలే!

**-రైతులకు యూరియా ఇవ్వలేని మీకు పాలించే అర్హత ఉన్నదా.**
**-జిల్లాలో రైతులు గోసలు పడుతుంటే ఎమ్మెల్యే,మంత్రి నిద్రపోతున్నరా**
**-ప్రజల ఓట్లతో గెలిచిన మీకు ప్రజా సమస్యలపై బాధ్యత లేదా**
**-రైతుల పై పోలీసుల దాడి ఖండిస్తున్నాం.**
**బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొడిగెలి శ్రీనివాస్**



**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**రాష్ట్రంలో రైతుల సమస్యలు పరిష్కరించడం చేతకాకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే గద్దె దిగాలని బహుజన్ సమాజ్ పార్టీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.శనివారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులు యూరియా కోసం గోస పడుతుంటే రైతులపై పోలీసులు దాడి చేయడం కాంగ్రెస్ దౌర్జన్య పాలనకు నిదర్శనమన్నారు.రైతులు కనీసం యూరియా సరఫరా చేయడం చేతగాని మీకు రాష్ట్రాన్ని పాలించే అర్హత ఉన్నదా? అంటూ ప్రశ్నించారు. జిల్లాలో రైతులు ఇబ్బందులు పడుతుంటే జలాలో ఉన్న మంత్రి, ఎమ్మెల్యే నిద్ర పోతున్నరా అంటూ ద్వజమెత్తారు.ప్రజల ఓట్లతో గెలిచిన మీకు ప్రజా,రైతు సమస్యలు పట్టవా అంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు.ప్రజా పాలన పేరుతో గ్యారంటీ లేని పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సోషల్ మీడియా ఇంచార్జ్ అశోక్, బీఎస్పీ మండల నాయకులు నర్సిములు,అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మునిపల్లిరాజు, ఆయన రచనలు అందరికీ ఆదర్శం

**ఘనంగా మునిపల్లెరాజు శత జయంతి వేడుకలు**





**నమస్తే భారత్, పోడూరు, ఆగస్టు - 30 :**మునిపల్లి రాజు, ఆయన రచనల్లో తెలుగు సాహిత్యం భవిష్యత్తు తరానికి ఆదర్శమని పెనుగొండ ఎస్వీకేపీ డాక్టర్ కె.ఎస్.రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు అన్నారు. శనివారం కళాశాల ఆధ్వర్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ వారి సౌజన్యంతో తెలుగు విభాగం జాతీయ సదస్సును రచయిత, కవి మునిపల్లి రాజు శతజయంతి వేడుకలు ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి.అప్పారావు అధ్యక్షతన కళాశాల సెమినార్ హాల్లో ఘనంగా నిర్వహించారు. మునిపల్లి రాజు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. సత జయంతి ఉత్సవాల పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వైవివి అప్పారావు మాట్లాడుతూ ఈ సదస్సును తమ కళాశాలలో కేంద్ర సాహిత్య అకాడమీ వాడు ఏర్పాటు చేయడం సంతోషదాయకం అన్నారు తెలుగు కనుమరుగవుతున్న ఈ రోజుల్లో ముందు తరాలకు తెలుగు సాహిత్యం చాలా అవసరమని, ఇటువంటి సదస్సులు ప్రోత్సాహకరమని అన్నారు. ముఖ్య అతిథి కళాశాల అధ్యక్షులు టి.నాగిరెడ్డి ప్రారంభ ఉపన్యాసంలో మునిపల్లిరాజు జన్మస్థలం, గొప్పతనం, రచనలను తెలిపారు. మునిపల్లిరాజు కుమార్తె కె.లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ తండ్రి శతజయంతి వేడుకలు పుణ్యక్షేత్ర ప్రదేశమైన పెనుగొండలో నిర్వహించడం ఆనందదాయకమని ఏనాడో చేసుకున్న పూర్వజన్మ సుకృతం అని కళాశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. తెలుగు సాహితీ అకాడమీ సలహా మండలిలో ముఖ్య పాత్ర పోషిస్తున్న మృణాళిని మాట్లాడుతూ మునిపల్లి రాజు రచనలను పాఠ్యాంశాల బోధనలో చేర్చాలని అభిప్రాయపడ్డారు. ఐ.ఏ.ఎస్ అధికారీ, తెలుగు రచయిత వాడ్రేవు చిన వీరభద్రుడు మాట్లాడుతూ మునిపల్లె రాజు మానవీయకవి అని, ఆత్మదర్శనం ఆయన రచనల్లో కనిపిస్తుందని వ్యాఖ్యానించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు మాట్లాడుతూ మునిపల్లిరాజు రచనలు అందరూ చదవాలని గొప్ప రచయితలను ప్రోత్సహించాలని కోరారు. అందరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలని పుస్తక పఠనం చాలా మంచి అలవాటని ఇలాంటి సదస్సులు అన్ని విద్యాసంస్థలలో ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సమావేశంలో సదస్సు కన్వీనర్ రంకిరెడ్డి రామ్మోహన్ రావు, ఎన్డివి వరప్రసాద్, కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ అతిథులను ఘనంగా సత్కరించారు.

# సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు..

**తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు**




**నమస్తే భరత్, రాజేంద్రనగర్, ఆగస్ట్ 30.** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఎన్నికల తరుణం రానే వచ్చింది, రాష్ట్రంలో ఎన్నికల పండుగ వాతావరణం నెలకొనబోతుంది స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇవాళ భేటీ అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది.అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు, ఇటీవలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. మరోవైపు సెప్టెంబర్ 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుంది.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 87
Sunday,august,31,2025
ఆదివారం,
ఆగష్టు 31, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# జర్నలిస్టు వృత్తి ఎంతో బాధ్యతాయుతమైనది

**సమాజసేవ చేసే జర్నలిస్టులు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి.**
**పేటలో జర్నలిస్టుల ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ.**





**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**జర్నలిస్టు వృత్తి సమాజంలో ఎంతో బాధ్యతయుతమైనదని, ప్రజల సమస్యలను పరిష్కరింప చేయడంలో వారి పాత్ర ఎంతో కీలకమని, అలాంటి జర్నలిస్టులు ప్రజలకు సేవ చేయాలంటే ఆరోగ్యం ముఖ్యమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఐజేయూ) ఆధ్వర్యంలో నారాయణపేట లైన్స్ క్లబ్, హైదరాబాద్ మలక్ పేట్ యశోద హాస్పిటల్, శ్రీ నేత్రా సనత్ నగర్ వారి సహకారంతో జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్. గార్డెన్ లో శనివారం జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నలుగురు వైద్య నిపుణులతో కూడిన 12 మంది మలక్ పేట్ యశోద ఆస్పత్రి వైద్య బృందం ఇక్కడికి వచ్చి జర్నలిస్టులకు, వారి కుటుంబీకులకు వైద్య పరీక్షలు నిర్వహించడం సంతోషకరమైన విషయమని, ఇదో అద్భుత కార్యక్రమమని ఐజేయూ యూనియన్ సభ్యులను ఆమె అభినందించారు. జర్నలిజం అనేది ఒత్తిడి తో కూడుకున్న వృత్తి అని, వార్తా సేకరణలో నిమగ్నమై సమయానికి తినకుండా జర్నలిస్టులు పని చేస్తారని, ఇలాంటి శిబిరాల సమయంలో వారు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యంగా గుండె కు సంబంధించిన పరీక్షలు తప్పక చేసుకోవాలన్నారు.జర్నలిస్టులు ప్రజల కోసం సేవ చేయాలంటే ముందు వారికి ఆరోగ్యమే ప్రధానం అన్నారు. శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని జర్నలిస్టులు నికార్సైన వార్తలు ఇవ్వాలని తెలిపారు. పోర్ట్ ఎస్టేట్ లో (శాసన సభ, కార్య నిర్వాహక శాఖ, న్యాయ వ్యవస్థ) మీడియా నాలుగవది అని ఆమె గుర్తు చేశారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ.. జర్నలిజం అనేది చాలా బాధ్యతతో చేసే పని అన్నారు. పోర్ట్ ఎస్టేట్ గా పిలువబడే మీడియా మిగతా మూడు వ్యవస్థలు సరిగ్గా పని చేస్తున్నాయా లేదా అని చూస్తుందన్నారు. జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, ఏదైనా రుగ్మత వచ్చినప్పుడే హాస్పిటల్ కు వెళ్తారని, కానీ అలా కాకుండా ఆరు నెలలు,లేదా సంవత్సరానికి ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. పోలీసు శాఖలో మెన్ పవర్, వెహికల్ పవర్ ఉంటాయన్నారు. శరీరం కూడా ఒక ఆర్గానిక్ యంత్రం లాంటిదని, దానికి పరీక్షలు అవసరమన్నారు. ఈసీజీ, టు డీ ఇకో, రక్త పరీక్షల లాంటి బేసిక్ పారామీటర్స్ చూసుకోవాలన్నారు. ఒత్తిడితో కూడిన ఈ వృత్తిలో ఆహారపు అలవాట్లు, దినచర్య అలవర్చుకోవాలని కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో జర్నలిస్టులతో పాటు వారి కుటుంబీకులు పరీక్షలు చేసుకోవడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయూ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు, యశోద ఆసుపత్రి వైద్య సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఐ జే యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ.. ఒకప్పటి జర్నలిజానికి, నేటి జర్నలిజానికి చాలా మార్పు వచ్చిందని, పోటీ తత్వం పెరిగిందని తెలిపారు. జర్నలిస్టులు ఉచిత సేవ చేస్తూ తమ ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా కేవలం పేరు కోసం వార్తలు ఇస్తుంటారని తెలిపారు. ఇదో పవిత్రమైన వృత్తి అని, జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ సూచన మేరకు నారాయణపేటలో యూనియన్ ఆధ్వర్యంలో ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు.సోషల్ మీడియా ప్రాబల్యం ఎక్కువైందని నిజా నిజాలు తెలియకుండా వార్తలను వ్యాప్తి చేస్తున్నారన్నారు. జర్నలిజం నైతిక విలువలను కాపాడుకునేందుకు వచ్చే నెల జిల్లాలో జర్నలిస్టులకు శిక్షణా తరగతులను నిర్వహించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జర్నలిస్టు లు ఆరోగ్యంగా ఉంటేనే మంచి వార్తలు ఇవ్వగలుగుతారని, లేకపోతే మైండ్ పనిచేయదన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంపై దృష్టి పెడితే విజయం సాధించవచ్చనీ అన్నారు. సేవా దృక్పథంతో సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టులు ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. శిబిరంలో మొత్తం 350 మంది జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. నారాయణపేట జిల్లాలో జర్నలిస్టుల పరంగా చేపట్టే ఇలాంటి కార్యక్రమాలకైనా జిల్లా కలెక్టర్ ఎస్పీలు సహకారం ఉంటుందని తమ యూనియల్ సభ్యులు చెబుతుంటారని, ఇకపై తమ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు కూడా కలెక్టర్ ఎస్పీలు సహకారం అందించాలని మధు గౌడ్ కోరారు. శిబిరానికి సహకరించిన లయన్స్ క్లబ్ సభ్యులకు, మలక్ పేట్ యశోద ఆస్పత్రి యాజమాన్యానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలతోపాటు మిగతా ముఖ్యులను యూనియన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. చివరగా కలెక్టర్, ఎస్పీ కలిసి శిబిరంలో ఏర్పాటుచేసిన ఈసీజీ టుడి ఇకో పరీక్షల కేంద్రాన్ని ప్రారంభించి, శిబిరంలో ఉన్న మిగతా అన్ని వైద్య పరీక్షల కేంద్రాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎంఏ రషీద్, టి యు డబ్ల్యూ జే ఐజే యూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోయిలకొండ నారాయణరెడ్డి, శివశంకర్, యూనియన్ వైద్య విభాగ కన్వీనర్ గద్వాల సంజీవ్ కుమార్, సభ్యులు నక్క శ్రీనివాస్, గణప రఘు, రాజేష్ కుమార్, సులిగం సురేష్ కుమార్ తో పాటు యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# 50 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తాం

**వృద్ధాప్య పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామీలు నెరవేర్చాలి**



**నమస్తే భారత్, రాజేంద్రనగర్, ఆగస్ట్ 30.** వృద్ధాప్య పింఛన్లు పెంచకుంటే 50 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని ఎమ్మార్పీఎస్ శంషాబాద్ మండలం ఇంచార్జ్ కొత్తూరు రమేష్ మాదిగ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో శనివారం ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రమేష్ మాదిగ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు వృద్ధాప్య పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నేడు హామీలను విస్మరించారని అడిగితే ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగులు వృద్ధులు వృద్ధాప్య చేయూత పింఛన్దారుల పోరాటంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 50 లక్షల మంది పింఛన్ దారులు ఉన్నారని, పెన్షన్లు పెంచకుండా ప్రభుత్వం దాటవేత ధోరణి అనుసరిస్తుందని అన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ గత మూడు నెలలుగా పోరాటం మొదలైందని పెన్షన్ దారులకు పెంచుతామన్నా పెన్షన్ పెంచకుండా పబ్బం గడుపుతుందని అన్నారు. ప్రభుత్వం పెన్షన్ దారుల పట్ల ఇదే ధోరణి అనుసరిస్తే వచ్చే నెలలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ అధ్యక్షులు చిన్నగండు భాస్కర్ మాదిగ, కవ్వగుడ అధ్యక్షుడు మంగళారం రఘు మాదిగ, రవి మాదిగ, కర్నూల్ నారాయణ, రజక నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మోత్కూల గూడ గ్రామంలో ఘనంగా విగ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు

**ఆ ఏకదంతునికి ఘనంగా నాలుగవ రోజు పూజ కార్యక్రమాలు**
**గణపతి పూజ నిర్వహించిన గ్రామ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు**
**పాల్గొన గ్రామ శివాజీ యూత్ అభివృద్ధి కమిటీ సభ్యులు**




**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 30:**వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం నందిగామ మండలం మోత్కూల గూడ గ్రామంలో గల శివాజీ యూత్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద గ్రామ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాలరాజు దంపతులు, మహేష్ దంపతులు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు పూజా కార్యక్రమాలు రాఘవ పంతులు ఆధ్వర్యంలో వేద మంత్రాలతో ఆ గణపయ్యను స్మరిస్తూ ఎలాంటి విఘ్నాలు కలగకుండా ఆ ఏకదంతుని కరుణాకటాక్షాలు ఆయన చల్లని చూపులు ఎల్లవేళలా వారి కుటుంబం పై ఉండాలని. నవరాత్రి ఉత్సవాలను ఇలాంటి విగ్నాలు కలగకుండా ప్రశాంత వాతావరణంలో పూజలు జరగాలని అలాగే మంచి వర్షాలు కురుస్తున్న ఈ శుభ సందర్భంలో పచ్చని పాడిపంటలతో ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు సిద్ధించాలని కోరుకుంటూ ఆ భగవంతుని కృపకు పాత్రులు కావాలని మనసా వాచా కర్మణా శిరస్సు వంచి పాదాభివందనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోత్కూల గూడ శివాజీ యూత్ అభివృద్ధి కమిటీ సభ్యులు,సీనియర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ నేతలు రమేష్, నరసింహ, యాదగిరి,శంకర్, నాగేష్,మల్లయ్య, భక్తిశ్రద్ధలతో గణనాథుని పూజలో పాల్గొన్నారు.

# క్రీడలు విద్యార్థినీ విద్యార్థుల జీవితాల్లో ఒక భాగం కావాలి

**ప్రస్తుత పరిస్థితుల్లో చదువుతోపాటు విద్యార్థిని విద్యార్థులకు క్రీడలు కూడా చాలా అవసరం**
**జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా చదరంగం కోచ్ వానరసి జగన్ కు సన్మానం**
**సన్మానించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు**






**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్30:**ప్రస్తుత సమాజ పరిస్థితులలో విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా అవసరం అంటూ, క్రీడల వలన మానసిక శక్తితో పాటు, శారీరక శక్తి కూడా పెరుగుతుందని, క్రీడలలో విజయం సాధిస్తే క్రీడాకారుల భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని, క్రీడలలో నైపుణ్యం సంపాదించుకుంటే ఒక మనిషి ఎంతో ఎత్తుకు ఎదగవచ్చని, విద్యార్థినీ విద్యార్థులు అందరూ క్రీడలను తమ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని, చదరంగం ఆడటం వలన మానసిక శక్తి మరింత బలపడుతుందని, జ్ఞాపకశక్తి బాగా పెరిగి చదువులో ఉన్నతంగా ఉంటామని, పోటీ పరీక్షలను తట్టుకొని విజయం సాధించే దిశగా పయనిస్తామని షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరసి జగన్ అన్నారు. ఈరోజు హాకీ దిగ్గజం ధ్యానచంద్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కమల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని షాద్నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, కళాశాల పూర్వ విద్యార్థి షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరసి జగన్ ను ఆత్మీయంగా శాలువతో సన్మానించి సత్కరించారు. క్రీడాకారులకు సమాజంలో ఒక మంచి గుర్తింపు ఉంటుందని, విద్యార్థిని విద్యార్థులందరూ చదువుతోపాటు క్రీడలను కూడా నేర్చుకుని, క్రీడల్లో నైపుణ్యం సంపాదించుకొని, తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని డిగ్రీ కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. క్రీడా అధ్యాపకురాలు నదిరా నేతృత్వంలో విద్యార్థుల కోసం చెస్, క్యారమ్స్, వాలీబాల్, కో.కో, కబడ్డీ, క్రికెట్, అథ్లెటిక్స్ వంటి వివిధ క్రీడల్లో పోటీలు అద్భుతంగా తమ ప్రతిభ చాటారు. అనంతరం విజేతలకు విద్యార్థులకు ప్రోత్సాహం అందించేందుకు ప్రిన్సిపల్ కమలా, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, క్రీడాకారుడు జగన్ సంయుక్తంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహవంతమైన క్రీడా స్ఫూర్తిని రగిలించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు డాక్టర్ శాంతి, జ్యోతి, దేవయ్య, యాదయ్య, జయ, అరుణ, సుష్మ, చామంతి, కృష్ణవేణి, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# జయపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం.

**నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో**



**నమస్తే భారత్ :-నర్సింహులపేట:** మహబూబాబాద్ జిల్లా నర్సింహుల పేట మండలం లోని జయపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి మండల సమన్వయ కమిటీ చైర్మన్ అలవాల శ్రీనివాస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి యాకన్న, ఉపేందర్ గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్ బేతమల్ల వెంకన్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవీలయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలకుర్తి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు నెలకార్తి అశోక్ రెడ్డి,నేలకుర్తి రామచంద్రారెడ్డి, సీతారాములు భద్రయ్య చుక్క వెంకన్న చుక్క వెంకన్న, మందుల ఎంకన్న రాస మల్ల వెంకన్న, బొల్లం శ్రీనివాస్ నకిరేకంటి నాగరాజు, గండి వెంకన్న యకయ్య, మల్ల రెడ్డి బిక్షం రెడ్డి, గోపాల్ రెడ్డి మురళి మధు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ కార్యక్రమం కు హాజరు అయిన సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్



**నమస్తే భారత్ ములుగు జిల్లాతేదీ, 30, 08, 2025 శనివారం:**ఈరోజు ITDAఏటూరునాగారం కార్యాలయం లో అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్మెంట్ అధికారి కోరం క్షేత్రయ్య, సీనియర్ అసిస్టెంట్ దుర్గయ్య లు పదవి విరమణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం కు సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ గారు హాజరు అయి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు అనంతరం చెర్ప రవీందర్ మాట్లాడుతు పదవి విరమణ సహజం అని అన్నారు. ఈ కార్యక్రమం లో కుర్సం రవి సౌలం రాంబాబు చేర్ప వీరమోహన్ రావు పులి గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# డీ ఎల్ ఆర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**లాభాల వాటాలో 5000 ఇచ్చిన ఇప్పించిన ఘనత ఐ ఎన్ టీ యూ సీ దే**
**ఐఎన్టీయూసీ కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్**



**నమస్తే భరత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 30)** కొత్తగూడెం,సింగరేణి : డిఎల్ఆర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడు కృషి చేస్తానని కే జి ఎం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అన్నారు. శనివారం జీకే ఓసి లో డిఎల్ఆర్ ఉద్యోగులను రజాక్ కలిశారు. వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, సింగరేణి లాభాల వాటాలలో కాంట్రాక్టు ఉద్యోగులకు ఐదువేల రూపాయల ఇప్పించిన ఘనత ఐఎన్టీయూసీ దే అని గుర్తు చేశారు. ఇంకా మెరుగైన వాటా ఇప్పించేందుకు కృషి చేస్తానని, ఐ ఎన్ టి యు సి యూనియన్ కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపు కుమారస్వామి, భీముడు,పోశం శ్రీనివాస్, కాసర్ల సమ్మయ్య ఓన్లీ వసంత్ రవీందర్ లక్ష్మణ్ రాజు దుర్గా సింగ్, పిట్ట శీను, ఎం శీను, కుమారి,పెద్దక్క,లక్ష్మీ,అమృల్లా తదితరులు పాల్గొన్నారు.

# మండపాల్లో ఘనంగా పూజలు అందుకుంటున్న గణపయ్య

**పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**నమస్తే భారత్, రాజేంద్రనగర్, ఆగస్ట్ 30,** పురపాలక పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఘనపయ్య మండపాల వద్ద పూజలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి శుక్రవారం జరిగిన పూజ కార్యక్రమాల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలోని శుక్రవారం యాదవ్ బస్తి, జండా చౌరస్తా, తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఘనపయ్య మండపాల వద్ద పూజా కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ గణపయ్య నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయని మండపాల వద్ద ఆధ్యాత్మిక భావం నెలకొందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు, భక్తులు, కాలనీవాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తదనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# సౌదా కంపెనీకి వి కే ఓ సి జేఏసీ నాయకులు వినతి పత్రం

**కంపెనీలో పాత కార్మికులను అందరినీ తీసుకోవాలని జేఏసీ నాయకుల డిమాండ్..**



**నమస్తే భారత్ ( సింగరేణి ప్రతినిధి ఆగస్టు 30)** ఓసి ఓబి వర్క్ టెండర్లో స్థానిక పాత కార్మికులు మరియు నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించవలెనని . ఎస్సీ, ఎస్టీ, బీసీ ఏజెన్సీ జేఏసీ యూనియన్స్ గౌరవపూర్వకంగా కంపెనీ వికి 7 ఓ సి ఓ బి వర్క్ టెండర్ రావడం ఒక శుభపరిణామంగా భావిస్తున్నాము. అని జేఏసీ నాయకులు ఈ సందర్భంలో, గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో పనిచేసిన పాత కార్మికులందరినీ ఒకేసారి తిరిగి పనిలోకి తీసుకోవాలని జయసి నాయకులు కోరాడు జరిగింది. అలాగే, పాత కంపెనీలో పనిచేసిన కార్మికులను జాయిన్ చేసుకున్న తర్వాత ఇంకా ఏమైనా ఖాళీలు మిగిలి ఉంటే, సింగరేణి విశ్రాంతి కార్మికుల కుమారులు, అలాగే %ూ.జ%. ప్రభావిత ప్రాంతాల్లో ఇల్లు. స్థలాలు కోల్పోయిన స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించవలసిందిగా ప్రత్యేకంగా కోరుతూ డిమాండ్ చేశారు. కంపెనీ మాన్ పవర్ తీసుకునేటప్పుడు జేఏసీ నాయకులకు తెలియజేయవలసిందిగా కూడా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు శంకుమార్ ప్రశాంత్, శివ శంకర్, గుండా శ్రీనివాస్, గుండా రమేష్, కిషోర్, సతీష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతు చెంప ఛెల్లుమనిపించడమేనా మీ సోకాల్డ్ ప్రజాపాలన రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు



**హైదరాబాద్ :** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. యూరియా అడిగినందుకు రైతు చెంప ఛెల్లుమనిపించడమేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన? ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా..? అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. ఈ ముఖ్యమంత్రికి తెలిసిన విద్యలు రెండే.. మూటలు మోయడం.. మాటలు మార్చడం అని హరీశ్‌రావు విమర్శించారు. యూరియా విషయంలో మొదటి నుంచి ఇప్పటిదాకా ఏం చెప్పారు. రాష్ట్రంలో యూరియా కొరతే లేదన్నారు.. ఏఐతో ఫేక్ ఫోటోలతో ప్రచారం అన్నారు. రాష్ట్రంలో రైతుల క్యూలైన్లే లేవన్నారు. తరువాత.. క్యూలో ఉన్నవాళ్లు రైతులే కాదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలే లైన్‌లో నిల్చున్నారన్నారు. చివరికి యూరియా కొరత నిజమేనని ఒప్పుకున్నారు కానీ కారణం మాది కాదు కేంద్రంలోని బీజేపీదన్నారు. రష్యా ఉక్రెయిన్ వార్ వల్లే ఈ సంక్షోభం అన్నారు. యుద్ధం వల్ల కాదు.. కాంగ్రెస్ సిద్ధంగా లేకపోవడం వల్ల యూరియా సంక్షోభం అని రైతులకు అర్థమైపోయింది. రైతులపై చేయి చేసుకున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, యూరియా సరఫరా చేయడంలో విఫలమైన ఈ సర్కారు యావత్ రైతాంగానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## గాలి మోటార్ల మీద తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్న సీఎం: బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి గాలి మోటర్‌లో తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డివిమర్శించారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల పెద్దఎత్తున పంట నష్టం జరిగిందని చెప్పారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులను కాపాడాలన్న కనీస ఇంకిత జ్ఞానం ముంఖ్యమంత్రికి లేదన్నారు. వేలాది ఎకరాల్ల పంట నష్టం, ప్రాణ నష్టం జరిగిందని, రైతులు నష్ట పోయారని చెప్పారు. ముఖ్యమంత్రికి ఏమాత్రం సోయి లేకుండా అందాల పోటీల మీద, మూసీ నదిపై రివ్యూలు నిర్వహిస్తూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీలో చర్చకు రావాల్సిన అనేక సమస్యలు ఉన్నాయని, మూడు రోజులు మాత్రమే సభను నడపాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. సీఎం చర్చలకు భయపడుతున్నారా అని ప్రశ్నించారు. భేషరతుగా 4 వారాలపాటు అసెంబ్లీ నిర్వహించాలని, ముఖ్యమంత్రికి దమ్ము, ధైర్యం లేక తప్పించుకు తిరుగుతున్నారని విమర్శించారు.

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్



**హైదరాబాద్ :** తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను నిర్ణయించింది. వీరిద్దరి పేర్లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రతిపాదిస్తూ.. సంబంధిత ఫైలును గవర్నర్‌కు ప్రభుత్వం పంపింది. అయితే అజారుద్దీన్ పేరును ప్రభుత్వం అనూహ్యంగా తెరపైకి తీసుకొచ్చింది. గతంలో సిఫారసు చేసిన అమేర్ అలీఖాన్ స్థానంలో అజారుద్దీన్‌కు చోటు లభించింది. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు అజారుద్దీన్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో.. ఆయనను ఎమ్మెల్సీగా ఎంపిక చేయడంపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. కాంగ్రెస్ తరపున జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో ఎవర్ని నిలబెడుతారనే అంశంపై జోరుగా చర్చ కొనసాగుతోంది.

## కాంగ్రెస్ నాయకుల అనుచరులకే ఇందిరమ్మ ఇండ్లు : రణపంగ కృష్ణ



**పెన్‌పహాడ్, ఆగస్టు 30 :** కాంగ్రెస్ నాయకుల అనుచరులకే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నట్లు సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ తెలిపారు. శనివారం పెన్‌పహాడ్ మండలం లింగాల గ్రామంలో ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి, ఇల్లు లేని నిరుపేద కుటుంబాలను పక్కనపెట్టి, కాంగ్రెస్ ఏజెంట్లకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినట్లు చెప్పారు. లింగాల - అన్నారం రోడ్డు నిర్మించాలన్నారు. మండల పరిధిలో చీదెళ్ల గ్రామంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే అర్హులైన పేదలకు అందివ్వాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా దెబ్బతిన్న రోడ్లకు తక్షణమే మరమ్మతు చేపట్టాలన్నారు. డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మించాలన్నారు. శాస్త్రీయ పద్ధతుల్లో వార్డుల విభజన జరిపి ఎన్నికలు నిర్వహించాలన్నారు. రైతులకు యూరియా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. లేకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం శాఖ కార్యదర్శి రణపంగ బుచ్చిరాములు, మాజీ ఉప సర్పంచ్ మామిడి భిక్షం గౌడ్. మాజీ వార్డు మెంబర్ రణపంగ పుల్లయ్య, లోడంగి మధు, రణపంగ అనిల్, నవనీత. సైదులు. సురేశ్ పాల్గొన్నారు.

# నిజాలను నిక్కచ్చిగా రాయండి

### జర్నలిస్టుల విలువల పరిరక్షణకు కృషి చేయండి
### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### టీయూడబ్ల్యూజే (ఐజేయూ) షాద్ నగర్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే







**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 30:** నిజాలను నిక్కచ్చిగా రాసేందుకు జర్నలిస్టులు కృషి చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) డివిజన్ నూతన కార్యవర్గం ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష,ఉపాధ్యక్షులతో పాటు కమిటీ సభ్యులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అంతకు ముందు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు జర్నలిస్టు యూనియన్ సభ్యులు శాలువాతో సత్కరించి, పూలబొకే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ జర్నలిస్టులు నిజాలను నిర్భయంగా రాయడంతో పాటు సమాజానికి విలువైన సందేశాలను ఇచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. జర్నలిస్టులు వృత్తి నైపుణ్యంతో పాటు జర్నలిస్టుల విలువలను పెంపొందించుకోవాలని ఆయన తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని, త్వరలోనే జర్నలిస్టులకు తీపి కబురు అందించనున్నట్లు వివరించారు. కొంతమంది జర్నలిస్టులు అడ్డదారులు తొక్కడమే కాకుండా విలువలను దిగదర్చే విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. బ్లాక్మెయిల్ వార్తలను రాయడం మానుకొని సమాజ అభివృద్ధి కోసం వార్తలు రాయాలని, వాస్తవాలను రాస్తేనే ప్రజల్లో ఆదరణ పొందవచ్చని పేర్కొన్నారు. జర్నలిస్టులను తాను ఎప్పుడు గౌరవిస్తానని, ఏ సమస్య ఉన్న జర్నలిస్టులు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్, ఎలక్ట్రానిక్ మీడియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చెక్కల శ్రీశైలం, కార్యదర్శి రాఘవేందర్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ ఆకుల శ్రీనివాస్, ప్రింట్ మీడియా జిల్లా కార్యదర్శి దన్నారం రమేష్, ఈసీ మెంబర్ ఇలియాస్, ప్రింట్ మీడియా డివిజన్ గౌరవ అధ్యక్షులు కృష్ణయ్య గౌడ్, అధ్యక్షులు బూర్గుల ఫణీంద్ర, ఉపాధ్యక్షులు మల్లికార్జున్, బంగారు మల్లేష్, సంతోష్, ప్రధాన కార్యదర్శి నీరటి శివకుమార్, ప్రచార కార్యదర్శి శేఖర్ యాదవ్, సంయుక్త కార్యదర్శులుగా అల్వాల దర్శన్ గౌడ్, జగన్, కోశాధికారిగా గోవిందు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు యాదగిరి, సమీ, రవి, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షులు నరసింహ, ఉపాధ్యక్షులు శివకుమార్ గౌడ్, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఫయాజ్, సంయుక్త కార్యదర్శులు సవాళ్ల రాజు, సాబేర్, విష్ణు, కోశాధికారి రజాక్ తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్. శాసనసభలో కేటీఆర్




**హైదరాబాద్ :** జీవించినంత కాలం మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్, డైనమిక్ లీడర్‌గా పని చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. శాసనసభలో మాగంటి గోపీనాథ్ సంతాప తీర్మానం సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఈ సభలో సోదరుడు, సహచరుడు, హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపీనాథ్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టాల్సి వస్తదని కలలో కూడా అనుకోలేదు. జీవించి ఉన్నంతకాలం ఆయన అనారోగ్యం గురించి చెప్పుకోలేదు. గుమ్మనంగా ఉంటూ తన వ్యక్తిగతమైన ఆరోగ్య విషయాలను చాలా రహస్యంగా ఉంచారు. కానీ పబ్లిక్ పరంగా చాలా యాక్టివ్‌గా ఉండేవారు. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్ అంటేనే సంపన్నులు నివసించే ప్రాంతం అని పేరు. కానీ అక్కడ ఉండేది మొత్తం పేద ప్రజలు. బస్తీలతో కూడిన ఏరియా. అలాంటి ఏరియాను మాగంటి గోపీనాథ్ ఎంతో అభివృద్ధి చేశారని కేటీఆర్ కొనియాడారు. హైదరాబాద్‌లోని హైదర్‌గూడలో గోపీనాథ్ జన్మించారు. ఇక్కడే చదవుకుని ఉస్మానియాలో డిగ్రీ చేశారు. ఎన్టీఆర్‌కు వీరాభిమానికిగా టీడీపీలో అడుగుపెట్టారు. బషీర్‌బాగ్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నివాసం ఉండేది మేం. ప్రస్తుతం ఉన్న అమర జ్యోతి ముందు ఓ కటౌట్ కనబడేది.. నిలువెత్తు కృష్ణుడు, రాముడు రూపంలో ఎన్టీఆర్ కటౌట్ ఉండేది.. దాని కింద మాగంటి గోపీనాథ్ అని రాసి ఉండేది. అప్పట్నుంచే తనకంటూ ఒక ప్రత్యేకత సంపాదించుకున్నారు గోపీనాథ్ అని కేటీఆర్ తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రియాశీలంగా రాజకీయాల్లో ఉన్నారు గోపీనాథ్. ఒక పార్టీని, నాయకుడిని నమ్ముకుంటే.. ఎన్టీఆర్ నాయకత్వంలో.. కేసీఆర్ నాయకత్వంలో కష్టమొచ్చినా నష్టమొచ్చినా పని చేశారు. ఎమ్మెల్యేగా సేవలందించారు. హ్యాట్రిక్ కొట్టడం ఎమ్మెల్యేలకు అంత సులువు కాదు. అది గోపీనాథ్‌కు సాధ్యమైంది. మాదాపూర్ ఏరియాలో చాలా చిన్న ఇంట్లో గోపీనాథ్ నివాసం ఉన్నారు. గోపీనా థ్ ఎప్పుడూ కూడా గుమ్మనంగా ఉండేవారు. ముగ్గురు పిల్లలు 21 ఏండ్ల లోపే. ఎవరూ సెటిల్ కాలేదు పెళ్లిల్లు కాలేదు. ఆయన ఇల్లు చూసి బాధపడ్డాం. బతుకమ్మ చీరలను ప్రారం భించే కంటే ముందు.. తన నియోజకవర్గంలో ప్రత్యేకత సంపాదించుకు బతుకమ్మ పండు గకు చీర పెట్టే సంస్కృతి తీసుకొచ్చారు గోపీనాథ్. నియోజ కవర్గంలో గోపన్న అని పిలుచుకుంటారు. ప్రజలతో నిత్యం మమేకమయ్యేవారు గోపీనాథ్ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఎస్పీఆర్ హిల్స్‌లో ఓ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే.. దాన్ని అడ్డుకుని పిల్లలకు గ్రౌండ్‌గా తీర్చిదిద్దారు. బతుకమ్మ వేడుకలు, రంజాన్, క్రిస్మస్ వేడుకలను ఆ గ్రౌండ్‌లో నిర్వహిం చారు. బతికినంత కాలం మాస్ లీడర్‌గా డైనమిక్‌గా ఉన్నారు. స్పందించే గుణం ఎక్కువ గోపీనాథ్‌కు. కేసీఆర్‌కు నమ్మిన విధేయుడిగా పని చేశారు. ఆయన మరణం పార్టీకి, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి తీరని లోటు. గోపీనాథ్ కుటుం బానికి మారీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుంది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## అసెంబ్లీ ప్రారంభం కాబట్టి వచ్చా మళ్లీ రాను



**హైదరాబాద్ :** మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సభ ప్రారంభం కాబట్టి అసెంబ్లీకి వచ్చానని.మళ్లీ రాను రానని తెలిపారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తన అనుచరులు, మద్దతుదారులతో కలిసి హైదరాబాద్‌కు వచ్చిన ఆయన.. గన్‌పార్క్ వద్దకు చేరుకుని అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు వరద కష్టాల్లో ఉన్నారని.. వారికి అండగా ఉండాల్సిన సమయం ఆసన్నమై ఒదని తెలిపారు. వరద సమయంలో మనం ఉండాల్సింది ప్రజల్లో కానీ అసెంబ్లీలో కాదని వ్యాఖ్యానించారు. ఈ సమయంలో ప్రజల్లో ఉండి, వారి కష్టాలు తీర్చడమే తన లక్ష్యమని చెప్పారు.కామారెడ్డి ప్రాంతంలో వరదల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. తన అనుచరులతో కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించి వారికి అండగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. అందువల్లే తాను అసెంబ్లీకి మళ్లీ రానని వివరించారు. ఇక మంత్రి పదవిపైనా రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎవరికైనా సరే పదవి శాశ్వతం కాదని అన్నారు. మంచి వ్యక్తిత్వం, సేవ చేయాలనే గుణమే శాశ్వతమని పేర్కొన్నారు. సేవాగుణం చచ్చేవరకూ ఉంటుందని.. కానీ పదవి మాత్రం ఉండదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా కాకుండా ఒక వ్యక్తిగా సహాయం చేస్తానని ప్రకటించారు. ప్రభుత్వమే అన్నీ చేయాలని అనుకుంటే సాధ్యం కాదు కదా అంటూ వ్యాఖ్యానించారు.మరోవైపు అసెంబ్లీ వద్ద కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరులు బల ప్రదర్శనకు దిగారు. తమ నాయకుడికి మంత్రి పదవి ఇవ్వాలంటూ నిరసనకు దిగారు.

## మీ కపట నాటకాలు ఆపండి బీఆర్ఎస్ నేతలపై మంత్రి తుమ్మల ధ్వజం



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు యూరియా కొరతపై చేస్తున్న ఆందోళనలను మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఖండించారు. ఇదంతా కపట నాటకమని మండిపడ్డారు. యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వం కారణమా? లేక కేంద్ర ప్రభుత్వమా.. కారణమేదో మీకు తెలియదా? యూరియా సరఫరా కేంద్ర ప్రభుత్వం పరిధిలోని విషయమని పదేళ్ల మీ పాలనలో మీకు తెలియదా? అంటూ బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. రైతుల ముసుగులో మీ ప్రేరేపిత ఉద్యమాలు ప్రజలు హర్షిస్తారా ? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం లేదనే అక్కసుతో రేవంత్ ప్రభుత్వాన్ని బదనం చేయాలనే దిగజారుడు రాజకీయం ఎవరి కోసం అంటూ ప్రశ్నించారు. జియో పాలిటిక్స్ వల్ల దేశీయ ఉత్పత్తి డిమాండ్‌కు తగ్గట్టు లేక యూరియా కొరత ఉంటే రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు ఎందుకు అంటూ మండిపడ్డారు. యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రశ్నించకుండా రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు ఎందుకని ఫైర్ అయ్యారు.రేవంత్ రెడ్డి పాలనలో మూడు పంట కాలాల్లో యూరియా కొరత లేనీ విషయం మీకు తెలియదా, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల యూరియా కొరత ఉంటే సీఎం రేవంత్ పై మీ శాపనార్థాలు ఏంటి? అని నిలదీశారు. కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేస్తేనే తెలంగాణకు యూరియా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. రైతాంగం ప్రయోజనాల కంటే మీ రాజకీయ ప్రయోజనాల కోసం మీరు చేసే నాటకాలు రైతులు నమ్మే స్థితిలో లేరని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

## మాగంటి గోపీనాథ్ క్రమశిక్షణ కలిగిన నాయకుడు : కేపీ వివేకానంద

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ రాజకీయాల్లో అరుదైన నాయకుడు అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కొనియాడారు. అసెంబ్లీలో మాగంటి గోపీనాథ్ సంతాప తీర్మానం సందర్భంగా వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడారు.మాగంటి గోపీనాథ్ మన మధ్య లేకపోవడం చాలా బాధకరం. వారు, నేను ఒకేసారి 2014లో ఈ సభలోకి అడుగుపెట్టాం. వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఈ సభలో వారితో కలిసి పని చేశాం. వారు చాలా మృదుస్వభావి. వివాదాలకు దూరంగా ఉండేవారు. 35 ఏండ్ల క్రితం మాగంటి గోపీనాథ్ నాకు పరిచయం. మా కుటుంబం, మా తండ్రి టీడీపీ ఆవిర్భావం నుంచి ఉన్నారు. అప్పట్నుంచి గోపీనాథ్‌తో సంబంధాలు ఉన్నాయని ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు.గోపీనాథ్ ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీకి నమ్మకంగా పని చేసేవారు. పార్టీ నాయకుడికి విధేయుడిగా ఉన్నారు. ఎన్టీఆర్, కేసీఆర్‌కు నమ్మకంగా పని చేశారు. ఒక రాజకీయ నాయకుడికి నిబద్ధదతో పని చేయడం, ప్రజలతో మంచి సంబంధాలు ఏర్పడరుచుకోవడం ముఖ్యం. కానీ ఈ రెండు లక్షణాలు చాలా మంది నాయకులకు ఉండవు. ఈ రెండు లక్షణాలు కొందరిలోనే ఉంటాయి.. అలాంటి అరుదైన వ్యక్తుల్లో గోపీనాథ్ ఒకరు. అధికారంలో ఉన్నా లేకపోయినా ఎన్టీఆర్‌తో అంటిపెట్టుకుని ఉన్న నాయకుల్లో గోపీ ఒకరు. అధికారం కోల్పోయిన తర్వాత ఎన్టీఆర్ నాచారం స్టూడియోలో ఉండేవారు. చాలా తక్కువ మంది అక్కడికి వెళ్లేవారు. గోపీతో పాటు కొంత మంది ఎన్టీఆర్ దగ్గరకు వెళ్లేవారు. ఆ రోజుల్లో కలిసి ఉన్న వ్యక్తులం, ఆలోచనలు పంచుకున్న వ్యక్తులం. అధికారం కోల్పోయిన తర్వాత కూడా బీఆర్ఎస్ పార్టీకి నిబద్ధతగా పని చేశారు. ఆ విధంగానే జూబ్లీహిల్స్ ప్రజలతో సత్సంబంధాలు నెలకొ ల్పారు.

# చరిత్ర సృష్టించిన జమ్మూకశ్మీర్ బౌలర్

## 47 ఏళ్ల క్రితం నాటి కపిల్‌దేవ్ రికార్డు బ్రేక్



న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్ పేస్ బౌలర్ ఆకిబ్ నబీ .. దేశవాళీ క్రికెట్‌లో కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. నార్త్ జోన్ బౌలర్ దులీప్ ట్రోఫీ మ్యాచ్‌లో వరుసగా నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు తీసుకున్నాడు. ఈస్ట్ జోన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో అతను ఈ రికార్డును నెలకొల్పాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో 28 ఏళ్ల బౌలర్ తన పేస్‌తో అదరగొట్టాడు. ఇన్నింగ్స్ 53వ ఓవర్‌లో వరుసగా విరాట్ సింగ్, మానిషి, ముక్తార్ హుసేన్ వికెట్లను తీసుకున్నాడు. ఆ తర్వాత ఓవర్‌లో తొలి బంతికే సూరజ్ సింధూ జైస్వాల్ వికెట్‌ను తీసుకున్నాడతను. దులీప్ ట్రోఫీ టోర్నీలో హ్యాట్రిక్ తీసిన బౌలర్లలో కపిల్ దేవ్ ఫస్ట్ ఉన్నారు. 1978లో నార్త్ జోన్ వర్సెస్ వెస్ట్ జోన్ మ్యాచ్‌లో కపిల్ హ్యాట్రిక్ తీశాడు. ఆ తర్వాత 2001లో వెస్ట్ జోన్ వర్సెస్ ఈస్ట్ జోన్ మ్యాచ్‌లో సాయి రాజ్ బహుతులే హ్యాట్రిక్ తీశాడు. తాజాగా జరుగుతున్న మ్యాచ్‌లో నబీ 10.1 ఓవర్లలో 28 రన్స్ ఇచ్చి 5 వికెట్లు తీసుకున్నాడు. బౌలర్ నబీ 2020లో జమ్మూకశ్మీర్ తరపున అరంగేట్రం చేశాడు. ఆ ఏడాది క్వార్టర్స్‌లో కర్నాటకపై మూడు వికెట్లు తీసుకున్నాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో వికెట్లు తీయలేదు. ఆ సీజన్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడి 24 వికెట్లు తీసుకున్నాడు. 18.50 యావరేజ్‌తో రెండు సార్లు అయిదేసి వికెట్లు తీసుకున్నాడు. ఆ తర్వాత రెండేళ్ల పాటు అతను క్రికెట్ ఆడలేదు. మళ్లీ గత సీజన్‌లో రంజీ ట్రోఫీ మ్యాచుల్లో చెలరేగాడు. 9 మ్యాచుల్లో 13 సగటుతో అతను 49 వికెట్లు తీసుకున్నాడు.

# విదేశీ లీగ్స్‌లో అశ్విన్



అంతర్జాతీయ క్రికెట్‌కు.. ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన రవిచంద్రన్ అశ్విన్‌తదుపరి ఏ నిర్ణయం ఏంటీ? అని అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఐపీఎల్లో అత్యధిక వికెట్ల వీరుల జాబితాలో ఐదో స్థానంలో ఉన్న యశ్ ఇకపై ఏ లీగ్‌లో ఆడుతాడు? అనేది త్వరలోనే తెలియనుంది. ఈ వెటరన్ ప్లేయర్ మాత్రం విదేశీ టీ20 లీగ్స్‌పై ఆసక్తి చూపిస్తున్నట్టు సమాచారం. 16 ఏళ్ల ఐపీఎల్ కెరీర్లో పొట్టి ఫార్మాట్ గురించి అణువణువు తెలుసుకున్న అశ్విన్ పలు విదేశీ ఫ్రాంచైజీలను ఆకర్షిస్తున్నాడు. మ్యాచ్ విన్నర్ అయిన ఈ స్పిన్ ఆల్‌రౌండర్‌ను దక్కించుకునేందుకు పలు జట్లు పోటీపడుతున్నాయి. వీటిలో హండ్రెడ్ లీగ, మేజర్ లీగ్ క్రికెట్, ఇంటర్నేషనల్ టీ20, ఎస్ఏ20.. వంటివి అశ్విన్‌తో ఒప్పందం కుదుర్చుకునేందుకు పావులు కదుపుతున్నాయి. భారత జట్టు తరఫున, ఐపీఎల్‌లో ఐదు జట్ల తరఫున చిరస్మరణీయ ప్రదర్శన చేసిన బౌలర్ అశ్విన్. క్యారమ్ బాల్స్‌తో బ్యాటర్లను బోల్తా కొట్టించే అతడు ఇకపై విదేశాల్లో తన స్పిన్ మ్యాజిక్ చూపించాలని భావిస్తున్నాడు. ఈ తమిళ తంబీ రికార్డులు తెలిసి అతడిపై కోట్లు కుమ్మరించేందుకు పలు విదేశీ లీగ్ జట్ల యజమానులు కాచుకొని ఉన్నారు. ఇంగ్లండ్ గడ్డపై జరుగుతున్న ది హండ్రెడ్ లీగ్‌లోని జట్లు అశ్విన్‌తో ఒప్పందం కోసం తహతహలాడుతున్నాయి. అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ ఫ్రాంచైజీలు, యూఈఏలోని ఐఎల్‌టీ20, దక్షిణాఫ్రికాలో కొనసాగుతున్న ఎస్ఏ20 లీగ్ జట్లు కూడా ఈ వెటరన్ ప్లేయర్‌ను సొంతం చేసుకోవాలని అనుకుంటున్నాయి. ఇవేవీ కుదరకుంటే. ఆస్ట్రేలియా పర్యటన మధ్యలోనే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి అందర్నీ ఆశ్చర్యపరిచిన అశ్విన్ ఐపీఎల్‌కు టాటా చెప్పాడు. ప్రస్తుతం అతడికి 38 ఏళ్లు. స్పిన్నర్ కాబట్టి మరో రెండు మూడేళ్లు ఆడగల సామర్థ్యం అతడి సొంతం. అయితే.. ఈ స్పిన్ దిగ్గజం అవసరమైతే కోచ్‌గానూ అవతారం ఎత్తేందుకు సిద్ధమవుతున్నాడు. ఇవేవీ కుదరకుంటే కామెంటేటర్‌గానూ అశ్విన్ రాణించే అవకాశాల్ని కొట్టిపారేయలేం.

# 8 ఫోర్లు, 15 సిక్స్‌లు 42 బంతుల్లో సెంచరీ



ఢిల్లీ ప్రీమియర్ లీగ్ 2025 ఎలిమినేటర్ మ్యాచ్‌లో వెస్ట్ ఢిల్లీ లయన్స్ కెప్టెన్ నితీష్ రాణా బ్యాట్ ఫుల్ స్వింగ్‌లో ఉంది. అతను సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్‌పై కేవలం 42 బంతుల్లో సెంచరీ చేసి తన జట్టును ఈ లీగ్‌లో క్వాలిఫైయర్-2కి తీసుకెళ్లాడు. ఈ సమయంలో, అతను 15 సిక్సర్లు కొట్టాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన నితీష్ రాణా, మ్యాచ్ సమయంలో ఏ బౌలర్‌ను కూడా వదిలిపెట్టలేదు. అందరిని దారుణంగా బాదేశాడు. ఈ క్రమంలో సౌత్ ఢిల్లీ సూపర్ స్టార్ స్పిన్నర్ దిగ్వేష్ రాఠితో కూడా గొడవకు దిగాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. నితీష్ రాణా తుఫాన్ ఇన్నింగ్స్..ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 201 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా, వెస్ట్ ఢిల్లీ లయన్స్ 17 బంతులు మిగిలి ఉండగానే ఏడు వికెట్ల తేడాతో మ్యాచ్‌ను గెలుచుకుంది. వెస్ట్ ఢిల్లీ కెప్టెన్ నితీష్ రాణా కేవలం 42 బంతుల్లోనే సెంచరీ సాధించడం ద్వారా ఈ మ్యాచ్‌ను పూర్తిగా ఏకపక్షంగా మార్చాడు. అతను 55 బంతుల్లో 8 ఫోర్లు, 15 సిక్సర్లతో అజేయంగా 134 పరుగులు చేశాడు. ఆడింది 4 మ్యాచ్‌లే.. కట్‌చేస్తే.. ప్రపంచ రికార్డ్‌నే మడతెట్టేశాడుఈ సమయంలో, అతను దక్షిణ ఢిల్లీ బౌలర్లందరినీ చిత్తు చేశాడు. దిగ్వేష్ రతి వేసిన ఒక ఓవర్‌లో నితీష్ వరుసగా 3 సిక్సర్లు కొట్టాడు. ఈ ఓవర్‌లో దిగ్వేష్ రతి 20 పరుగులు ఇచ్చాడు. నితీష్ రాణాతో పాటు, వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ క్రిస్ యాదవ్ 22 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్లతో 31 పరుగులు చేశాడు. మయాంక్ గోసైన్ 15 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. దక్షిణ ఢిల్లీ తరపున సుమిత్ కుమార్ బెనివాల్ రెండు వికెట్లు పడగొట్టాడు. అమన్ భారతికి ఒక వికెట్ దక్కింది. దీనికి ముందు, దక్షిణ ఢిల్లీ బ్యాట్స్‌మెన్ అద్భుతంగా బ్యాటింగ్ చేశారు.

# క్వార్టర్స్‌లోకి సాత్విక్-చిరాగ్ జోడి



న్యూఢిల్లీ: బ్యాడ్మింటన్ వరల్డ్ చాంపియన్‌షిప్ లో భారత జోడికి పతకం ఖాయమైంది. ఇవాళ జరిగిన క్వార్టర్ ఫైనల్లో సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడి 21-12, 21-19 స్కోరుతో విజయం సాధించారు. మలేషియాకు చెందిన ఒలింపిక్ మెడలిస్టు జోడి ఆరన్ చియా, సోహ్ వూయి యిక్‌లపై గెలుపొందారు. సెమీస్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఇండియన్ జోడికి దాదాపు పతకం ఖాయమైనట్లే. పారిస్ ఒలింపిక్స్‌లో మలేషియా జోడి చేతిలో ఓడిన తీర్చుకున్నారు. కేవలం 43 నిమిషాల్లోనే ఈ మ్యాచ్‌ను ముగించారు. మ్యాచ్ గెలవడం అద్భుతంగా ఉన్నట్లు చిరాగ్ తెలిపాడు. మలేషియా ప్రత్యర్థులతో ఆడడం ఉత్సాహంగా ఉన్నట్లు చెప్పారు. చాలా సార్లు గట్టి పోటీ ఎదుర్కోవాల్సి వచ్చిందని, అయితే ఇవాళ గెలవడం నిజంగా సంతోషంగా ఉన్నట్లు చిరాగ్ చెప్పాడు. 2022 ఈవెంట్‌లో సాత్విక్-చిరాగ్ జోడి బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు మరో పతకాన్ని గెలుచుకోనున్నారు. ఏషియన్ గేమ్స్ చాంపియన్స్‌గా నిలిచిన భారత జోడి మెన్స్ డబుల్స్ సెమీఫైనల్లో 11వ సీడ్ ప్లేయర్లు చెన్ బో యాంగ్, లియు యితో తలపడనున్నారు. సెమీస్‌లో ఆడుతున్నప్పుడు అండర్‌డాగ్స్ ఎవరూ ఉండరని చిరాగ్ అన్నాడు. మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు క్వార్టర్స్‌లో ఓడిన విషయం తెలిసిందే

# రూపీ 88.09 ఆల్‌టైమ్ కనిష్ఠానికి దేశీయ కరెన్సీ విలువ



డాలర్‌తో పోల్చితే మరో 51 పైసలు పతనం

ముంబై, ఆగస్టు 29 : రూపాయి మారకం విలువ మునుపెన్నడూ లేనివిధంగా ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. శుక్రవారం ట్రేడింగ్‌లో తొలిసారి 88 మార్కును దాటేసింది. ఈ క్రమంలోనే డాలర్‌తో పోల్చితే దేశీయ కరెన్సీ వాల్యూ 51 పైసలు పడిపోయి 88.09 వద్దకు చేరింది. దీంతో ఈ ఏడాది ఆగస్టు 5న నమోదైన కనిష్ఠ స్థాయి (87.88) కనుమరుగైపోయినైట్టెంది. ఇక ఒకానొక దశలోనైతే 88.33 వద్దకు క్షీణించడం గమనార్హం. ఈ ఏడాది ఫిబ్రవరి 10న 87.95 స్థాయికి పడిపోగా.. మళ్లీ ఇప్పుడే అంతకంటే ఎక్కువగా దిగజారింది. అయితే ట్రంప్ టారిఫ్‌లు, భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై కొనసాగుతున్న ఉత్కంఠ, దేశం నుంచి తరలిపోతున్న విదేశీ కరెన్సీ నిధులు.. ఇవన్నీ కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయని నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. దిగుమతులు భారం అసలే ట్రంప్ టారిఫ్‌లతో ఉక్కిరిబిక్కిరవుతున్న భారత్‌ను.. రూపాయి విలువ పతనం మరింతగా కుంగదీస్తున్నది. దిగుమతులు ఇంకా భారం కానున్నాయి మరి. దీంతో ద్రవ్యోల్బణం భయాలు వెంటాడుతున్నాయి. చివరకు దేశ ఆర్థిక వృద్ధిరేటు బలహీనపడేలా పరిస్థితులు వెళ్తున్నాయి. ఫారెక్స్ నిల్వలు డౌన్‌దేశంలోని ఫారెక్స్ నిల్వలు మరింత క్షీణించాయి. ఈ నెల 22తో ముగిసిన వారంలో 4.386 బిలియన్ డాలర్లు పడిపోయాయి. దీంతో 690.72 బిలియన్ డాలర్లకు భారత్‌లో డాలర్ నిల్వలు దిగజారినట్టు ఆర్బీఐ శుక్రవారం తెలిపింది.


# జీడీపీ హుషారు రూపాయి బేజారు



**జూన్ త్రైమాసిక వృద్ధి 7.8%**
**అంచనాలను మించి పరుగు**
**జీవితకాల కనిష్ఠానికి రూపాయి**
**ఒక్క రోజులో 51 పైసలు డౌన్**

**న్యూఢిల్లీ:** భారత ఆర్థిక వ్యవస్థ 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో (క్యూ1) అంచనాల ను మించి 7.8% వృద్ధి రేటును నమోదు చేసింది. తొలి త్రైమాసికానికి ఇటీవల ఆర్‌బీఐ ప్రకటించిన అంచనా 6.5% కన్నా ఇది చాలా అధికం. ఇది ఐదు త్రైమాసికాల గరిష్ఠ స్థాయి. ఆ రకంగా ప్రపంచంలో త్వరితగతిన వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా తన స్థానాన్ని భారత్ నిలబెట్టుకుంది. గత ఏడాది జనవరి-మార్చి త్రైమాసికంలో నమోదైన వృద్ధి రేటు 8.4% తర్వాత నమోదైన గరిష్ఠ స్థాయి ఇదే. కాగా ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో చైనా ఆర్థిక వృద్ధి రేటు 5.2 శాతానికే పరిమితం అయింది. అయితే ఇది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు అమలులోకి రాక ముందు పరిస్థితి. ఇప్పుడు భారత ఉత్పత్తులపై 50% సుంకాలు అమలులోకి రావడంతో టెక్స్‌టైల్స్ సహా కీలక ఎగుమతి రంగాలు డీలా పడి వృద్ధి అంచనాలను తలకిందులు చేయవచ్చని పరిశీలకులంటున్నారు. జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎసఓ) శుక్రవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం వ్యవసాయ రంగం క్యూ1లో బలమైన వృద్ధి రేటు నమోదు కావడానికి ఊతం ఇచ్చింది. అలాగే వాణిజ్యం, హోటళ్లు, ఆర్థిక, రియల్ ఎస్టేట్ రంగాలు సహా సేవల రంగం కూడా ఈ వృద్ధికి బాసటగా నిలిచింది. ఎన్ఎసఓ గణాంకాల్లోని ప్రధానాంశాలు..వ్యవసాయ రంగం క్యూ1లో 3.7% వృద్ధి రేటు నమోదు చేసింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఈ రంగం వృద్ధి రేటు 1.5 శాతంగా ఉంది. తయారీ రంగం వృద్ధి మాత్రం మందకొడిగా ఉంది. ఈ రంగం వృద్ధి రేటు 7.6% నుంచి 7.7 శాతానికి పెరిగింది. స్థిర ధరల్లో ఆర్థిక వ్యవస్థ విలువ గత ఏడాది క్యూ1తో పోల్చితే రూ.44.41 లక్షల కోట్ల నుంచి రూ.47.89 లక్షల కోట్లకు పెరిగింది. అంటే వృద్ధి రేటు 7.8 శాతంతో సమానం. ప్రస్తుత ధరల ప్రకారం ఆర్థిక వ్యవస్థ విలువ రూ.రూ.86.05 లక్షల కోట్లుంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.79.08 లక్షల కోట్లతో పోల్చితే వృద్ధిరేటు 8.8 శాతంగా ఉంది. ప్రభుత్వ తుది వినియోగ వ్యయం బలమైన పునరుజ్జీవంతో 4% నుంచి 9.7 శాతానికి పెరిగింది. రిటైల్ ప్రైవేట్ తుది వినియోగ వ్యయం మాత్రం 8.3% నుంచి 7 శాతానికి దిగజారింది. స్థిర ధరల ప్రకారం స్థూల స్థిర పెట్టుబడులు 6.7% నుంచి 7.8 శాతానికి పెరిగాయి. విభిన్న విధానాల ద్వారా జీడీపిఅంటే వృద్ధి రేటు 7.8 శాతంతో మదింపులో ఏర్పడిన వ్యత్యాసం రూ.33,384 కోట్ల నుంచి రూ.1.11 లక్షల కోట్లకు పెరిగింది. పాతాళానికి రూపాయిట్రంప్ సుంకాల ప్రభావం ఫారెక్స్ మార్కెట్‌పై తీవ్రంగా పడింది. శుక్రవారం అమెరికా డాలర్ మారకంలో రూపాయి తొలిసారిగా 88 కన్నా దిగజారింది. శుక్రవారం ఉదయం 87.73 వద్ద ప్రారంభమైన రూపాయి త్వరితగతిన దిగజారుతూ ఒక దశలో 88.33 వరకు కూడా పడిపోయింది. చివరికి నష్టాన్ని 51 పైసలకు పరిమితం చేసుకుని 88.09 వద్ద ముగిసింది. ఈ రెండూ జీవితకాల కనిష్ఠ స్థాయిలే. కాగా గురువారం నాడు రూపాయి 11 పైసలు నష్టపోయి 87.58 వద్ద ముగిసింది.

# బంగారం ధరల్లో మళ్లీ పెరుగుదల



భారత్‌లో బంగారం ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. పండుగ సీజన్‌తో పాటు అంతర్జాతీయ పరిణామాలు కూడా బంగారం ధరలకు రెక్కలొచ్చేలా చేస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర స్వల్పంగా పెరిగి రూ.1,03,320కు చేరుకుంది (%+శీశ్రీూ ఞ్వ శీఅూబస్త్ర% 30). ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.94,710, 18 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.77,490గా ఉంది. కిలో వెండి ధర రూ.1,19,800కు చేరుకుంది. ప్లాటినం ధర కూడా స్వల్పంగా పెరిగి రూ.38,160కు చేరింది. దేశంలో పండుగ సీజన్‌తో పాటు భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితులు, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధిస్తుందన్న అంచనా బంగారం ధరలు పెరిగేలా చేస్తున్నాయని స్టాక్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

# ఈ స్కీమ్‌లో ఒక్కసారి ఇన్వెస్ట్ చేస్తే చాలు నెలకు 1 లక్ష రూపాయలు



పదవీ విరమణ తర్వాత డబ్బు గురించి ఆందోళన చెందుతున్నారా? ఇందు కోసం ఎల్ఐసీలో ఓ ప్రత్యేక స్కీమ్ ఉంది. ఈ పథకం పేరు %వా×జ% జీవన్ శాంతి పథకం. ఈ స్కీమ్‌లో అతిపెద్ద లక్షణం ఏమిటంటే మీరు ఒక్కసారి మాత్రమే డబ్బు పెట్టుబడి పెట్టాలి. ఆ తర్వాత మీకు జీవితాంతం పెన్షన్ లభిస్తుంది. అంటే మీ ఆదాయం పదవీ విరమణ తర్వాత కూడా ఉంటుంది. అలాగే మీరు ఆర్థికంగా బలంగా ఉంటారు. ఈ ప్లాన్ సింగిల్ ప్రీమియం పాలసీ. అంటే మీరు ఒకసారి మాత్రమే పెట్టుబడి పెట్టాలి. ఈ ప్లాన్‌లో కనీస మొత్తం రూ. 1.5 లక్షల నుండి ప్రారంభమవుతుంది. మీ సౌలభ్యం ప్రకారం.. మీరు దీని కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టవచ్చు. పెట్టుబడి ఎంత ఎక్కువగా ఉంటే పెన్షన్ అంత ఎక్కువగా ఉంటుంది. ఈ ప్లాన్‌ను 30 నుండి 79 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తులు కొనుగోలు చేయవచ్చు. అంటే ఇది యువకులు, వృద్ధులు ఇద్దరికీ సరైన ఎంపిక. ఒకసారి పెట్టుబడి పెట్టండి.. జీవితాంతం ప్రయోజనాలను పొందండి:మీరు ఈ పథకంలో డబ్బు పెట్టుబడి పెడితే 5 సంవత్సరాల తర్వాత మీ పెన్షన్ తీసుకోవడం ప్రారంభించవచ్చు. ఉదాహరణకు మీరు 55 సంవత్సరాల వయస్సు గలవారైతే, రూ. 11 లక్షలు పెట్టుబడి పెడితే 5 సంవత్సరాల తర్వాత అంటే 60 సంవత్సరాల వయస్సు నుండి మీకు ప్రతి సంవత్సరం దాదాపు రూ. 1 లక్ష పెన్షన్ రావడం ప్రారంభమవుతుంది. మీరు మీ సౌలభ్యం ప్రకారం నెలవారీ, మూడు నెలలు, ఆరు నెలలు లేదా వార్షికంగా కూడా ఈ పెన్షన్ తీసుకోవచ్చు. రెండు రకాల పెన్షన్ సౌకర్యం:ఈ పథకంలో మొదటిది సింగిల్ లైఫ్ ప్లాన్. దీనిలో ఒకరికి మాత్రమే పెన్షన్ అందుతుంది. అలాగే రెండవది జాయింట్ లైఫ్ ప్లాన్. దీనిలో భార్యాభర్తలిద్దరికీ పెన్షన్ అందుతుంది. జాయింట్ లైఫ్ ప్లాన్‌లోని వ్యక్తులలో ఒకరు మరణిస్తే మిగిలిన డబ్బు వారి నామినీకి అందిస్తారు. ఈ విధంగా మీ కుటుంబం కూడా ఆర్థికంగా సురక్షితంగా ఉంటుంది. లోన్, పాలసీని సరెండర్ చేసే సౌకర్యం:ఈ పథకం మరో పెద్ద లక్షణం ఏమిటంటే, పాలసీ ప్రారంభించిన 3 నెలల తర్వాత మీరు పాలసీపై రుణం తీసుకోవచ్చు. కానీ రుణ మొత్తం మీ వార్షిక పెన్షన్‌లో 50% కంటే ఎక్కువ ఉండకూడదు. మీ అవసరాలు మారాయని లేదా పాలసీ మీకు సరైనది కాదని మీరు భావిస్తే మీరు దానిని ఎప్పుడైనా సరెండర్ చేయవచ్చు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 87
Sunday,august,31,2025
ఆదివారం,
ఆగష్టు 31, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# నారా రోహిత్ 'సుందరకాండ' మెప్పించిందా




లెక్చరర్ ని ప్రేమించిన అమ్మాయి కథతో వెంకటేశ్ హీరోగా కె. రాఘవేంద్రరావు రూపొందించిన చిత్రం 'సుందరకాండ'. అయితే దానికి రివర్స్ లో స్టూడెంట్ ని ప్రేమించిన లెక్చరర్ కథతో తయారైన సినిమా తాజా 'సుందరకాండ'. హిట్టు మొహం చూసి చాలా కాలమైన నారా రోహిత్ క్రిటికల్ సబ్జెక్ట్ కి ఓటేశాడు. నైఫ్ ఎడ్జ్ లాంటి ఈ కథని ఎంతో కన్విసింగ్ గా చెబితే తప్ప ఆడియన్స్ కి డైజెస్ట్ అవదు. మరి కొత్త దర్శకుడు వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకత్వంలో సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మాతలుగా వచ్చిన ఈ సినిమా జనాలను ఎలా ఆకట్టుకుంటుందో చూద్దాం.కథ: సిద్ధార్థ్ (నారా రోహిత్) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. నలభైకి దగ్గర్లో ఉంటాడు. కానీ పెళ్లి కాదు. అమ్మాయిల్లో అతనికి నచ్చిన ఐదు గుణాలు ఉండాలని, అలా ఉన్నవాళ్లనే పెళ్లి చేసుకుంటానని ఫిక్స్ అయి కూర్చుంటాడు. అలా చాలామంది అమ్మాయిలను తిరస్కరిస్తాడు. చిన్నప్పుడు స్కూల్లో తన సీనియర్ వైష్ణవి (శ్రీదేవి విజయ్‌కుమార్)లో అతను గమనించిన ఐదు క్వాలిటీస్ తనకు కాబోయే భార్యలో ఉండాలని కోరుకుంటాడు. కుటుంబ సభ్యులు, స్నేహితులు ఎంతగా చెప్పినా మాట కూడా వినడు. ఉద్యోగ రీత్యా అమెరికా వెళ్తున్న సమయంలో ఎయిర్‌పోర్ట్‌లో ఐరా (వృతి వాఘాని) సిద్ధార్థ్‌కి తారసపడుతుంది. ఫస్ట్ లుక్‌లోనే ఆమెను ఇష్టపడతాడు. దాంతో అమెరికా ప్రయాణం క్యాన్సిల్ చేసి ఐరాని పెళ్లికి ఒప్పిస్తాడు. ఐరా తల్లితో పెళ్లి విషయం మాట్లాడటానికి వెళ్తే అక్కడొక ట్విస్ట్. ఆ ట్విస్ట్ ఏంటి? చిన్నప్పుడు ఇష్టపడ్డ వైష్ణవి తారసపడటంతో ఏం జరిగింది. సిద్ధార్థ్, ఐరా పెళ్లి జరిగిందా? లేదా? అన్నది కథ. శ్లేషణఏజ్ బార్ అయిన ఓ యువకుడి ప్రేమకథ ఇది. సిద్ధార్థ్ పెళ్లి చూపులు సీన్తో కథ మొదలవుతుంది. తను కోరుకున్న ఐదు గుణాల విషయంలో కాంప్రమైజ్ కాడు సిద్ధార్థ్. ఆ అయిదు గుణాలను చెప్పడానికి కాస్త సమయం తీసుకున్నాడు దర్శకుడు. ఇక చిన్నప్పటి క్లాస్మేట్ శివ (అజయ్)తో ఫైట్ సీన్ అవసరం లేదనిపించింది. ఏదో యాక్షన్ పార్ట్ ఉండాలి అన్నట్లు ఆ సీన్ ఇరికించిన ఫీలింగ్ కలుగుతుంది. ఆ తర్వాత కథ వైజాగ్కి షిఫ్ట్ అవుతుంది. కథలోకి సత్య, బేబీ సునయన రావడంతో పరుగులు తీస్తుంది. అయితే కథ ఇంటర్వెల్కి చేరుకుంటున్న సమయానికి కథలో కాన్ఫ్లిక్ట్ ఏంటనేది తెలిసిపోతుంది. నెక్ట్స్ జరగబోయేది ఇదే అని అర్థమైపోతుంది. అయినా సెకెండాఫ్ ఎంగేజ్ చేసేలా ఉంటుంది. సెకెండాఫ్ ఊహకు దగ్గరగానే ఉన్నా ఏం జరగబోతోంది%$% దర్శకుడు ఎలా చెప్పగలడు అనే క్యూరియాసిటీని పెంచుతుంది. ఆ ఆసక్తి కలిగించడానికి దర్శకుడు హీరోహీరోయిన్ల మధ్య రాసుకున్న సంభాషణలే కారణం. దానితోపాటు సత్య పాత్ర, ఫ్రెండ్స్ మధ్య సింపుల్ వేలో ఇచ్చిన ఫన్, ఫీల్ గుడ్ సీన్స్ను దర్శకుడు పర్ఫెక్ట్ గా వర్కవుట్ చేయడంతో కాన్ఫ్లిక్ట్ ఇష్యూ పక్కకు వెళ్లిపోయింది. సిద్ధార్థ్, ఐరా, వైష్ణవి ముగ్గురు మధ్య సాగే సున్నితమైన పాయింట్ ఇది. దర్శకుడు చెప్పిన విధానంలో ఏమాత్రం తడబడ్డా సినిమా తేడా కొడుతోంది. తల్లిని ప్రేమించి పిల్లతో పెళ్ళి అనే పాయింట్ ను దర్శకుడు కన్విన్సింగ్ చెప్పడంలో ఎక్కడా తడబాటుకు లోను కాలేదు. అక్కడే చక్కని సన్నివేశాలు, స్క్రీన్ ప్లే తో బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్లి దర్శకుడిగా తనని తాను నిరూపించుకున్నాడు. చివర్లో క్లాస్ పీకిన భావన కలిగినా భావోద్వేగాలు పండంచటంతో బోర్ కొట్టదు. నటీనటుల పనితీరు..నారా రోహిత్ యూత్ ఫుల్ సినిమా చేసి చాలా కాలమైంది. బొద్దుగా ఉన్నా ఇందులో యూత్ ఫుల్ లుక్ లో కనిపించాడు. సిద్ధార్థ్ పాత్రకు న్యాయం చేశాడు. వృతి వాఘునిది కీలకమైన పాత్రే. గ్లామర్ గా, యాక్టివ్ గా కనిపించింది. శ్రీదేవి విజయ్ కుమార్ షాకింగ్ లుక్లో కనిపించింది. టీనేజ్ అమ్మాయిగా, టీనేజ్ దాటిన అమ్మాయికి తల్లిగా రెండు వేరియేషన్స్ పర్ఫెక్ట్గా చూపించింది. ఆమె పాత్రలో నటనకు మంచి స్కోప్ ఉంది. ఇక సినిమాలో మెయిన్ ఎంటర్టైనర్ సత్య అనే చెప్పుకోవాలి. ఆద్యంతం తనదైన శైలి కామెడీతో మెప్పించాడు. భారంగా ఉన్న సన్నివేశాల్లో హాస్యం తో అలరించాడు. తనకు రాసిన ప్రతి డైలాగ్ నవ్వించింది. అతని భార్యగా బేబీ సునయన కూడా మంచి పాత్రే దక్కింది. రోహిత్ కు అక్కగా వాసుకి క్యారెక్టర్ బావుంది. ఉంది. నరేశ్, రూపాలక్ష్మికి ఈ తరహా పాత్రలు కొత్తేమీ కాదు. ఫ్రెండ్స్ గ్యాంగ్ లో అభినవ్ గోమటం బాగా చేశాడు. అజయ్, వీటీవీ గణేష్ చిన్న పాత్రల్లో మెరిశారు. ప్రదేశ్ ఎం వర్మ సినిమాటోగ్రఫీ బాగుంది. లియోన్ జేమ్స్ మ్యూజిక్ ఫర్వాలేదు. కొన్ని సన్నివేశాల్లో సౌండింగ్ కాస్త ఎక్కువ అనిపించింది. 'డియర్ ఐరా' పాట బాగుంది. మిగిలిన పాటలు బాగున్నా కథకు స్పీడ్ బ్రేక్ అనిపించేలా ఉన్నాయి. నేపథ్య సంగీతం బాగుంది. పాయింట్లో చిన్నచిన్న లూప్ హెూల్స్ ఉన్నా పాత్రలకు దర్శకుడు రాసుకున్న మాటలు ప్లస్ అయ్యాయి. కాలేజ్, సీమంతం సీన్స్ కు కాసంత కత్తెర వేసుంటే క్రిస్పీ గా ఉండేది. ఫైనల్ గా క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఇది. పండుగకు చక్కని వినోదాన్ని పంచుతుంది. హిట్ కోసం చూస్తున్న హీరో నారా రోహిత్ కు కమ్ బ్యాక్ అనే చెప్పాలి. ఓ సారి ఫ్యామిలీతో చక్కగా చూసేయవచ్చు

# ఓజీలో టిల్లు రాధిక ఐటెం సాంగ్



ఓజీ.. ఓజీ.. ఓజీ.. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ విన్నా ఇదే వినిపిస్తుంది. మరో కొన్నిరోజుల్లో ఓజీ ప్రేక్షకుల ముందుకు రానుంది. పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం ఓజీ. డీవీవీ దానయ్య ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమాలో ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇక ఈసారి సుజీత్ చాలా గట్టిగా కొట్టడానికి ట్రై చేస్తున్నాడు. దానికోసమే స్టార్ క్యాస్టింగ్ మొత్తాన్ని రంగంలోకి దింపాడు. బాలీవుడ్ స్టార్ హీరో ఇమ్రాన్ హష్మీ విలన్ గా నటిస్తుండగా.. అర్జున్ దాస్, శ్రీయా రెడ్డి, నారా రోహిత్ కు కాబోయే భార్య సిరి లేళ్ల లాంటివారు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.ఈ హైప్ తోనే సతమతమవుతుంటే.. సుజీత్ ఇక్కడితో ఆగకుండా మరో హాట్ బ్యూటీని కూడా రంగంలోకి దించినట్లు తెలుస్తోంది. డీజే టిల్లుతో ఓవర్ నైట్ స్టార్ గా మారిన నేహా శెట్టి ఓజీలో నటిస్తుంది. ఈ విషయాన్నీ ఆమె స్వయంగా ఒకషాప్ ఓపెనింగ్ ఈవెంట్ లో చెప్పుకొచ్చింది. అయితే అది ఏ క్యారెక్టర్ అనేది రివీల్ చేయలేదు. అందుతున్న సమాచారం ప్రకారం.. ఓజీలో నేహా ఐటెంసాంగ్ లో నటిస్తుందని అంటున్నారు. క్యారెక్టర్ తో పాటు ఒక సాంగ్ లో నటించి కనుమరుగవుతుందని టాక్ నడుస్తోంది. నిజంగా నేహాకు ఇది లక్కీ ఛాన్స్ అని చెప్పొచ్చు.రాధికా అనే బ్రాండ్ తరువాత నేహా అంతటి విజయాన్ని దక్కించుకోలేకపోయింది. స్టార్ హీరోల సరసన అవకాశాలు వచ్చినా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. ఇప్పుడు ఓజీలో ఒక చిన్న పాత్రలో కనిపించినా ఆమెకుగుర్తింపు లభిస్తుంది. సాంగ్ హిట్ అయినా.. లేక క్యారెక్టర్ కనెక్ట్ అయినా అమ్మడని ఆపడం ఎవరి తరం కాదు అని చెప్పొచ్చు. సుజీత్ చివరి సినిమా సాహెూలో ఐటెంసాంగ్ ఏ రేంజ్ లో హిట్ అయ్యిందో అందరికీ తెల్సిందే. ఈసారి అంతకుమించి ఉండాలని కుర్ర డైరెక్టర్ ప్లాన్ చేస్తున్నాడు. మరి ఎన్నో అంచనాల నడుమ సెప్టెంబర్ 25 న ఓజీ రిలీజ్ అవుతున్న ఈ సినిమా రికార్డులను సృష్టిస్తుందో చూడాలి.

# విశాల్ ఆస్తులు ఎన్ని కోట్లు ఉన్నాయో తెలుసా



తమిళ చిత్రపరిశ్రమలోని స్టార్ హీరోలలో విశాల్ ఒకరు. ఎక్కువగా యాక్షన్ సినిమాలతో వరుస హిట్స్ అందుకున్నారు. దాదాపు 24 ఏళ్లుగా సినీరంగంలో చక్రం తిప్పుతున్న విశాల్.. కొన్ని నెలలుగా సినిమాలకు దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో నటి సాయి ధన్సికను పెళ్లి చేసుకోబోతున్నట్లు ఇటీవల అధికారికంగా ప్రకటించారు. వీరిద్దరి వివాహం ఈ ఏడాది చివర్లో జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆగస్ట్ 29న ఇరు కుటుంబ సభ్యుల సమక్షంలో ఇద్దరి నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది. ఇందుకు సంబంధించిన ఫోటోస్ తన ఇన్ స్టాలో విశాల్ షేర్ చేయడంతో క్షణాల్లో వైరల్ గా మారాయి. దీంతో ఇప్పుడు విశాల్ పెళ్లి తేదీ, అతడి పర్సనల్ లైఫ్, ఆస్తుల గురించి తెలుసుక ోవడానికి నెటిజన్స్ తెగ ఆసక్తి చూపిస్తున్నారు.

# అల్లు కుటుంబంలో విషాదం చిరంజీవి ఎదుట అల్లు అర్జున్ కంటతడి



అల్లు కుటుంబంలో విషాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అల్లు అర్జున్ నానమ్మ, అల్లు అరవింద్ తల్లి అల్లు కనకరత్నమ్మ (94) కన్నుమూయడంతో కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న కనకరత్నమ్మ శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. దీంతో అల్లు కుటుంబంతో పాటు మెగా కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మరోవైపు అల్లు కనకరత్నమ్మ మృతి పట్ల సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. పలువురు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు అల్లు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె భౌతికకాయాన్ని అల్లు అరవింద్ నివాసానికి తరలించగా, ఈరోజు మధ్యాహ్నం కోకాపేటలో అంత్యక్రియలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో అల్లు నివాసానికి చేరుకుంటున్నారు. అల్లు కనకరత్నమ్మ దివంగత హాస్యనటుడు అల్లు రామలింగయ్య సతీమణి. మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖకు ఆమె స్వయానా తల్లి. ఈ విషాద సమయంలో మెగా కుటుంబ సభ్యులు కూడా అల్లు అరవింద్ ఇంటికి చేరుకుంటున్నారు.ఇక నానమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న అల్లు అర్జున్ ముంబైలో తన సినిమా షూటింగ్‌ను మధ్యలో ఆపేసి హుటాహుటిన హైదరాబాద్ వచ్చారు.భిలాషులు పెద్ద సంఖ్యలో అల్లు నివాసానికి అనంతరం నానమ్మ మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ క్రమంలోనే అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్న మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ తన తల్లి మరణంతో శోకసంద్రంలో ఉన్న అల్లు అరవింద్, అలాగే తీవ్ర దుఃఖంలో ఉన్న అల్లు అర్జున్‌ను చిరంజీవి ఓదార్చారు. ఇక నానమ్మ మీద ఉన్న ప్రేమతో అల్లు అర్జున్ చిరంజీవి ఎదుట కంటతడి పెట్టుకున్నారు. మరోవైపు అల్లు కనకరత్నమ్మ మృతి పట్ల సినీ ప్రముఖులు, అభిమానులు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు.

# అతనితో నాకు పెళ్లైంది ఊహించని షాక్ ఇచ్చిన జాన్వీ



అలనాటి అందాల తార శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తూ ఇండస్ట్రీలో హీరోయిన్ గా రాణిస్తుంది. ధడక్ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టి వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది జాన్వీ కపూర్. మొన్నటివరకు హిందీలో వరుసగా సినిమాలు చేసి ఆకట్టుకుంది ఈ బ్యూటీ. కమర్షియల్ సినిమాలతో పాటు లేడీ ఓరియెంటెడ్ మూవీస్ లోనూ నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఎప్పటికప్పుడు ప్రయోగాత్మక సినిమాలు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోతుంది ఈ చిన్నది.పెట్టింది రూ. 5కోట్లు.. వచ్చింది రూ.60 కోట్లు.. ఇప్పటికీ ఓటీటీలో దుమ్మురేపుతున్న చిన్న సినిమాఇక గత ఏడాది ఎన్టీఆర్ కు జోడీగా దేవర సినిమాలో నటించింది. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాతో తెలుగులోకి అడుగుపెట్టింది జాన్వీ. త్వరలోనే దేవర 2 రానుంది. అలాగే మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ సరసన కూడా నటిస్తుంది జాన్వీ కపూర్. బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్దిలో హీరోయిన్ గా నటిస్తుంది. ఇక సోషల్ మీడియాలో జాన్వీ అందాలకు యమా క్రేజ్ ఉంది. అందాలు ఆరబోస్తూ కుర్రాళ్లను కవ్విస్తుంది ఈ చిన్నది.ఇదెక్కడి ట్విస్ట్ రా మావ..! ఈ సీనియర్ హీరోయిన్ భర్త టాలీవుడ్ హీరోనా..!! ఏ ఏ సినిమాలు చేశాడంటే తాజాగా ఈ ముద్దుగుమ్మ కొన్ని ఆసక్తికర కామెంట్స్ చేసింది. గతంలో నేను చాలా సార్లు నాకు పెళ్లయిందని అబద్ధం చెప్పా.. వేరే దేశాలకు వెళ్ళినప్పుడు నేను ఎక్కువగా ఇలా అబద్దాలు చెప్తుంటా.. అమెరికా వెళ్ళినప్పుడు నేను ఏదైనా హెూటల్ కు వెళ్ళినప్పుడు అక్కడి వెయిటర్స్, రెస్టారెంట్ వాళ్లు నాకు ఫోన్ నెంబర్లు ఇచ్చేవారు. నేను ఆర్డర్బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్దిలో హీరోయిన్ ఇవ్వక ముందే నా టేబుల్ మీదకు ఫుడ్ వచ్చేస్తుంది.. దాంతో ఏం చేయాలో అర్థం కాక నా స్నేహితుడు ఓరీకి నాకు పెళ్లి అయిందని అబద్ధం చెప్పాను. దాంతో వాళ్లు నన్ను పట్టించుకోవడం మానేశారు. నేను ఆ రోజులను ఎప్పటికీ మర్చిపోలేను.. అంటూ చెప్పుకొచ్చింది జాన్వీ కపూర్.

# ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తల్లి కన్నుమూత




ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తల్లి, దివంగత నటుడు అల్లు రామలింగయ్య భార్య అల్లు కనకరత్నం కన్నుమూశారు. గతకొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఈరోజు( ఆగస్టు 30 ) తెల్లవారుజామున కన్నుమూశారు. అల్లు కనకరత్నంగారి వయస్సు 94. అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ సినిమా పనుల్లో ముంబైలో ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే ముంబై నుండి బయలు దేరాడు అల్లు అర్జున్. మధ్యాహ్నం కోకాపేటలో అల్లు కనకరత్నంగారి అంత్యక్రియలు జరగనున్నాయి. అల్లు అరవింద్ తల్లి కన్నుమూయడంతో సినీ ఇండస్ట్రీలో విషాదం చోటు చేసుకుంది. సినీ ప్రముఖులు అల్లు కనకరత్నం మృతికి సంతాపం తెలుపుతున్నారు.అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు. అల్లు అరవింద్ పలు సినిమాలు నిర్మిస్తున్నారు. బడా సినిమాలతో పాటు చిన్న చిన్న సినిమాలను కూడా ప్రొడ్యూస్ చేస్తున్నారు అల్లు అరవింద్.

# రోషన్ కనకాల 'మోగ్లీ' గ్లింప్స్




యువ కథానాయకుడు రోషన్ కనకాల తన తాజా చిత్రం 'మోగ్లీ 2025'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. తాజాగా, ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా చిత్ర యూనిట్ ఒక గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ గ్లింప్స్‌ను మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లాంచ్ చేసి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ గ్లింప్స్‌లో హీరో నాని వాయిస్ ఓవర్‌తో ప్రారంభం కావడం విశేషం. ఇందులో రోషన్ కనకాల రగ్గడ్ అవతారంలో, పూర్తి కొత్త లుక్‌లో కనిపించి అందరినీ ఆకట్టుకున్నాడు. కథానాయికగా సాక్షి మడోల్కర్, విలన్‌గా బండి సరోజ్ కుమార్ మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. 2025లో అటవీ నేపథ్యంతో సాగే ఒక ప్రేమకథగా ఈ సినిమా రూపొందుతున్నట్లు గ్లింప్స్‌లో చూపించారు. అటవీ సన్నివేశాలు, గ్రాఫిక్స్ సినిమాపై ఈ గ్లింప్స్‌లో హీరో నాని వాయిస్ ఓవర్‌తో ప్రారంభం కావడం విశేషం. ఇందులో రోషన్ కనకాల రగ్గడ్ అవతారంలో, పూర్తి కొత్త లుక్‌లో కనిపించి అందరినీ ఆకట్టుకున్నాడు. కథానాయికగా సాక్షి మడోల్కర్,ఆసక్తిని పెంచే విధంగా ఉన్నాయి. ఈ చిత్రానికి కెమెరామెన్‌గా రామ మారుతి.ఎం, సంగీత దర్శకుడిగా కాలభైరవ పని చేస్తున్నారు. ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించే అవకాశం ఉంది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567